

జై భీమ

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV
STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా



సంపుటి - 07 | సంచిక 341 | ఎడిటర్ : బరిగెల శివ | గురువారం 12, నవంబర్ 2026 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పంజాబ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్

విద్యా.. విధ్వంసం !



విద్యా హక్కులన్నీ సంపన్నులకేనా.!

విద్యా వ్యవస్థలను రాజకీయాల పాలు చేస్తున్నారు.

విలువలు లేని వీసీలతో పాడవుతున్న విద్య.

రాజకీయ నాయకుల సిఫారసు లేనిది ఏ పని జరగడం లేదు.

జాతీయ నూతన విద్యా విధానంలో దిగజారుడు అంశాలు.

దేశవ్యాప్తంగా లక్షలాది విద్యాసంస్థలకు అనుమతుల లోపం కలదు.

12 ఏళ్ల పాటు విద్యకు విలువ లేకుండా చేస్తున్నారు.

నీట్ ప్రశ్న పత్రాల లీకులు విద్య విధానాన్ని పాడుచేసాయి.

నూతన పాఠ్యాంశాల తయారీలో కొరవీలకు కొదవలేదు.

విద్యాసంస్కరణలను మారుస్తున్నామంటూ విద్యపై దాడి చేస్తున్నారు.

దేశవ్యాప్తంగా ఉద్యోగ నియమాలు పాటించని అధికారులపై చర్యలు తీసుకోవడం లేదు.





డాక్టర్ బరిగెల శివ

జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్



దేశ భవిష్యత్తుకు పునాదిగా నిలవాల్సిన విద్యారంగం నేడు రాజకీయ ప్రయోజనాలకు వేదికగా మారుతోందని డాక్టర్ బరిగెల శివ ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దాల్సిన విశ్వవిద్యాలయాలు రాజకీయ జోక్యంతో తమ ప్రాధాన్యతను కోల్పోతున్నాయని విమర్శించారు. విద్యా సంస్కరణల పేరుతో పేద విద్యార్థులను ఉన్నత విద్యకు దూరం చేసే పరిస్థితులు ఏర్పడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. జాతీయ నూతన విద్యావిధానం రూపకల్పనలో మేధావుల సూచనలకు తగిన ప్రాధాన్యత ఇవ్వలేదని ఆరోపించారు. ప్రభుత్వ విద్యాసంస్థలను బలోపేతం చేయాల్సిన పాలకులు ప్రైవేటు విద్యా వ్యాపారానికి ప్రోత్సాహం కల్పిస్తున్నారని మండిపడ్డారు. విశ్వవిద్యాలయాల్లో రాజకీయ జోక్యం పెరిగి విద్యా ప్రమాణాలు, పరిశోధనల నాణ్యత దెబ్బతింటున్నాయని పేర్కొన్నారు. నీట్ ప్రశ్నపత్రాల లీకేజీలు విద్యార్థుల జీవితాలను, పరీక్షల విశ్వసనీయతను ప్రశ్నార్థకం చేస్తున్నాయని అన్నారు. అధిక ఫీజుల భారంతో పేద, మధ్యతరగతి విద్యార్థులకు ఉన్నత విద్య అందని ద్రాక్షగా మారుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. గత విద్యావిధానానికి, నూతన విద్యావిధానానికి మధ్య ఉన్న వ్యత్యాసాలను వివరిస్తూ కేంద్ర ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. విద్యను వ్యాపారంగా కాకుండా సామాజిక హక్కుగా గుర్తించి ప్రభుత్వ విద్యాసంస్థలను కాపాడినప్పుడే దేశ అభివృద్ధి సాధ్యమని డాక్టర్ బరిగెల శివ స్పష్టం చేశారు. - హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)

2

వైద్య విద్యార్థులపై విచక్షణ దాడి

కోఠిలో ఉద్రిక్తత.. ఎఫ్ఎంజి వైద్యులపై పోలీసుల చర్య!

స్టైపెండ్ సమానత్వం, పెండింగ్ బకాయిల కోసం 34 రోజులుగా ఆందోళన

వైద్య విద్యార్థులను వేధిస్తున్నారు.

విద్యార్థుల ఫీజుల బకాయిలను తక్షణమే చెల్లించాలి.

దాడులు చేయించడం ప్రభుత్వ వైఫల్యం.

2

మూసీ ప్రక్షాళనకు అనుమతులు

త్వరలో టెండర్ల ప్రక్రియ ప్రారంభం

తొలి విడతలో 21 కిలోమీటర్ల మేర మూసీ పునరుజ్జీవనం

తమ్మిడికుంట చెరువు పునరుద్ధరణ ప్రారంభించిన సీఎం

చెరువుల పరిరక్షణతో భూగర్భ జలాల పెంపు

మూసీ అభివృద్ధిలో రాజకీయాలకు అతీతంగా భాగస్వాములు కావాలి

హైదరాబాద్, నవంబర్ 11 (జై భీమ్ న్యూస్) :

హైదరాబాద్ ప్రజల భవిష్యత్తుకు కీలకమైన మూసీ నది ప్రక్షాళన ప్రాజెక్టుకు అవసరమైన అన్ని అనుమతులు లభించాయని, త్వరలో టెండర్ల ప్రక్రియ ప్రారంభిస్తామని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి తెలిపారు. 55 కిలోమీటర్ల మేర విస్తరించిన మూసీ నదిలో తొలి విడతగా 21 కిలోమీటర్ల మేర పునరుజ్జీవన పనులు చేపట్టనున్నట్లు వెల్లడించారు. హైటెక్ సిటీ ప్రాంతంలో ఆధునికంగా పునరుద్ధరించిన తమ్మిడికుంట చెరువును ప్రారంభించిన సందర్భంగా మాట్లాడుతూ నగరంలోని చెరువులను ఆక్రమణల నుంచి విముక్తి చేసి, భూగర్భ జలాలను పెంచడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. 14 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న తమ్మిడికుంటను 30 ఎకరాలకు విస్తరించేందుకు సినీనటుడు అక్కినేని నాగార్జున రెండు ఎకరాల స్థలాన్ని సమాజ ప్రయోజనం కోసం అందించారని ప్రశంసించి ఆయనను సత్కరించారు. గతంలో

హైదరాబాద్‌లో 1,372 చెరువులు ఉండగా వివిధ కారణాలతో సగం కనుమరుగయ్యాయని, తమ్మిడికుంటతో పాటు బతుకమ్మకుంట, బుమ్-రుక్నుద్దౌలా, సున్నం చెరువు, నల్లచెరువు, ఫాక్స్ సాగర్, మియాపూర్ చెరువు తదితర దాదాపు 20 చెరువులను పునరుద్ధరిస్తున్నామని తెలిపారు. ఆక్రమణల కారణంగా వర్షపు నీరు జనావాసాల్లోకి చేరి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, 1908 వరదల అనంతరం నిర్మించిన ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ జలాశయాలు నేటికీ నగరానికి నీరందిస్తున్నాయని గుర్తుచేశారు. మూసీ కాలుష్యం వల్ల నల్గొండ జిల్లా ప్రజలు తీవ్ర ఇబ్బందులు

- మిగతా 6లో..





ఏసీపీని మర్యాదపూర్వకంగా కలిసిన డా. బరిగెల శివ

2

వర్ధన్నపేట ఏసీపీ ఆంబాటి నరసన్నకు ఆత్మీయ సన్మానం

అంబేద్కర్ ఆశయాల ప్రచారంపై ఇరువురి చర్చ

రాజ్యాంగ విలువలు, సామాజిక న్యాయంపై అవగాహన అవసరం

పరిశోధనాత్మక జర్నలిజం కృషికి ఏసీపీ ప్రశంసలు


ప్రజాప్రయోజన కార్యక్రమాలు మరింత విస్తరించాలని ఆకాంక్ష

జై భీమ్ తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా
Jai Bheem TV
సామాన్యుడి ఆయుధంగా

విద్యా... విధ్వంసం.....

విద్యా హక్కులన్నీ సంపన్నులకేనా.!
విద్యా వ్యవస్థలను రాజకీయాల పాలు చేస్తున్నారు.
విలువలు లేని వీసీలతో పాడవుతున్న విద్య.
రాజకీయ నాయకుల సిఫారసు లేనిది ఏ పని జరగడం లేదు.
జాతీయ నూతన విద్యా విధానంలో బిగజారుడు అంశాలు.
దేశవ్యాప్తంగా లక్షలాది విద్యాసంస్థలకు అనుమతుల లోపం కలదు.
12 ఏళ్ల పాటు విద్యకు విలువ లేకుండా చేస్తున్నారు.
నీట్ ప్రశ్న పత్రాల లీకులు విద్య విధానాన్ని పాడుచేసాయి.
నూతన పాఠ్యాంశాల తయారీలో కొరవీలకు కొదవలేదు.
విద్యాసంస్కరణలను మారుస్తున్నామంటూ విద్యపై దాడి చేస్తున్నారు.
దేశవ్యాప్తంగా ఉద్యోగ నియమాలు పాటించని అధికారులపై చర్యలు తీసుకోవడం లేదు.

డాక్టర్ బరిగెల శివ.




హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)

భారతదేశ విద్యా విధానంలో విధ్వంసమైన సంస్కరణలను ఏర్పాటు చేసుకొని విద్యకు మనుగడ లేకుండా చేస్తున్నారని డాక్టర్ బరిగెల శివ అన్నారు. యూజిసి నియమాలకు విరుద్ధమైన ఆంక్షలుతో ప్రైవేట్ యూనివర్సిటీలు దేశంలోని ప్రభుత్వ విద్యాసంస్థలను శాసిస్తున్నాయని మండిపడ్డారు. రాజకీయ పలుకుబడితో నిర్మించబడుతున్న విద్యాసంస్థలకు అనుకోని రీతిగా యూనివర్సిటీల నిర్మాణాత్మక అనుమతులు లభించబడుతున్నాయని వాటి వల్ల సెంట్రల్ యూనివర్సిటీల ప్రాధాన్యత ఆయా రాష్ట్రాలలోని ప్రభుత్వ యూనివర్సిటీల ప్రాధాన్యత పూర్తిగా తగ్గిపోతుందని భావించాల్సి ఉందన్నారు. దేశంలో ఏ విధమైనటువంటి విద్యా విధానం కొనసాగుతుందో దేశంలోని మేధావులు అందరూ విచిత్ర పడుతున్నారని పేర్కొన్నారు. జాతీయ విద్యా విధానం 2020తో దేశవ్యాప్తంగా నూతన విద్యా సమీకరణలను తీసుకువస్తున్నామంటూ కేంద్ర ప్రభుత్వం దేశంలోని మేధావులను మోసం చేసిందని ఘంటాపదంగా చెప్పారు. అట్టి విద్యావిధానాన్ని అన్ని రాష్ట్రాల్లోని మేధావులు తీవ్రంగా వ్యతిరేకించినప్పటికిని కేంద్ర ప్రభుత్వం వాటిని ఏమాత్రం పరిగణలోకి తీసుకోకుండా వాళ్లు ప్రవేశపెట్టిన విద్యా విధానాన్ని తూచా తప్పకుండా అనుసరిస్తూ అమలుపరచాల్సిందే అంటూ అన్ని రాష్ట్రాలపై హుకుం జారీ చేయడం కేంద్ర పరిధిలోని విద్యాసంస్థలకు రాష్ట్ర పరిధిలోని విద్యాసంస్థలకు ఒకే రకమైన ఆంక్షలు విధించబడవని తెలిసినప్పటికిని జాతీయ విద్యా విధానాన్ని తమ గుప్పిట్లో పెట్టుకొని దేశంలో విద్యా వ్యాపారాన్ని కొనసాగించడానికి కేంద్ర ప్రభుత్వం తమ రాజకీయ చతురతను ఉపయోగించినట్లుగా దేశంలోని మేధావులు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నట్లు తెలిపారు.

నూతన విద్యాతో ఎవరికి మేలు

దేశంలో ప్రవేశపెట్టబడిన నూతన విద్యా విధానం పరిణామాలను గమనించిన మేధావులందరూ దానిని తీవ్రంగా వ్యతిరేకిస్తూ దేశవ్యాప్తంగా అనేక రకమైన విద్యాపరమైన సెమినార్లు నిర్వహిస్తూ దేశంలో విద్యా విధానాలు ఏ విధంగా ఉండాలో విద్యాసంస్కరణలు విశ్వవిద్యాలయాల మనుగడలకు ఏ విధంగా దోహదపడాలి అనే అంశాలపై క్షేత్రస్థాయిలో అవగాహన సమావేశాలు నిర్వహించబడినప్పటికి అన్ని రాష్ట్రాల్లో జరిగిన మేధావుల సమావేశాలతో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన విద్యా విధానంలో కొన్నింటిలోనైనా మార్పులను తీసుకురాగలవేమోనని ఎంతగానో ఆశించిన సందర్భంలో కేంద్రం ప్రవేశపెట్టిన నూతన విద్యా విధానంలో ఏమాత్రం మార్పులు సంభవించకుండా యూజీసీ ఆధ్వర్యంలో తీసుకోబడిన నిర్ణయాలను జాతీయ విద్యా సంస్థలకు రాష్ట్ర విద్యా సంస్థలకు అనువదింప చేశారని వాటి వల్ల విద్యాపరమైన అంశాలే కాకుండా పాఠ్యాంశాల తయారీలో కోర్సుల రూపకల్పనలో ఎన్నో రకాల వ్యత్యాసాలు చేర్చబడ్డాయని వాటివల్ల సెంట్రల్ యూనివర్సిటీలలో గాని రాష్ట్రస్థాయి యూనివర్సిటీలలో గాని పేదవాళ్లు విద్యను చదువుకోవడానికి అనుకూలత లభించకపోవడం బాధాకరమన్నారు. దానితోపాటు జాతీయస్థాయిలోని విశ్వవిద్యాలయాలలో పూర్తిగా రాజకీయ ప్రభావం జోక్యం చేసుకొని ఇప్పటివరకు అన్ని రాష్ట్రాల సెంట్రల్ విశ్వవిద్యాలయాలలో నియమించుకున్న ఉద్యోగులలో బిజెపి పార్టీకి సంబంధించిన వాళ్లతో పాటు ఆర్ఎస్ఎస్ అనుబంధ సంస్థలకు అనుకూలంగా ఉన్నటువంటి వ్యక్తులను ఉద్యోగ అవకాశాలు కల్పించి సెంట్రల్ యూనివర్సిటీలను బిజెపి యూనివర్సిటీలుగా మార్చేసుకుని మేధావులకు పరిశోధనలకు విద్యా ప్రమాణాలకు ఏమాత్రం సంపూర్ణ రక్షణ లేకుండా కేవలం రాజకీయ సమావేశాలతో ఆర్ఎస్ఎస్ సమావేశాలతో విద్యార్థి యూనియన్ల సమూహాలతో కేంద్ర విశ్వవిద్యాలయాలను నింపుకొని రాజకీయపరమైన విద్వేషాలను రెచ్చగొడుతూ జాతీయ విశ్వవిద్యాలయాలలో రాజకీయ ప్రభావాన్ని చలాయిస్తున్నారని మండిపడ్డారు. అన్ని రాష్ట్రాల్లో కొనసాగుతున్న విశ్వవిద్యాలయాలలో నూతన పాఠ్యాంశాల నిర్మాణంలో నూతన సిలబస్ రూపకల్పనలో నూతన కోర్సుల సిద్ధపాటులో కేంద్ర ఆధిపత్యం స్పష్టంగా దాడి చేస్తున్నట్టుగా ఉందని సూటిగా నిలదీశారు. ఆయా రాష్ట్రాలలోని ప్రభుత్వాలు సాంకేతికపరమైన విద్యను అందించడం కోసం రాష్ట్ర పరిధిలోని విద్యాసంస్థలకు పూర్తి బాధ్యతయుతమైన హక్కుదారులుగా ఉంటూ విద్యను అభివృద్ధి పరిచే క్రమంలో విశ్వవిద్యాలయాలను కాపాడుకుంటూనే ప్రైవేట్ విశ్వవిద్యాలయాలతో పోటీపడుతూ ప్రభుత్వాలను నడుపుకునే క్రమంలో ఆయా రాష్ట్ర ప్రభుత్వాలతో ఏమాత్రం సంబంధం లేకుండా కేంద్ర ప్రభుత్వమే నేరుగా రాష్ట్ర ప్రభుత్వాల విద్యా విధానాలను శాసిస్తూ యూజిసి నిర్ణయించి అమలుపరిచిన విధానాలను మాత్రమే రాష్ట్ర పరిధిలో కొనసాగించబడే విధంగా యూనివర్సిటీలలోని విద్యా విధానాలపై దాడి చేయడంలో కేంద్ర ప్రభుత్వ ఆధిపత్యం దాగి ఉందని అందులో భాగంగానే అన్ని రాష్ట్రాల్లోని ప్రభుత్వ విశ్వవిద్యాలయాలను రాజకీయపరమైన లబ్ధితో మతపరమైన లబ్ధితో ఆర్ఎస్ఎస్ పరమైన గ్రూపులతో శాసించడం కోసం పెత్తనం చేస్తుందని స్పష్టంగా అర్థం అవుతుంది అన్నారు. ముఖ్యంగా దక్షిణ భారతదేశంలో రాజకీయపరమైన అంశాలపైనే కాకుండా విద్యాపరమైన అంశాలలో ఎంతో నాణ్యత కలిగిన మేధావులు ఉన్నారని వాళ్ళ సూచనలను వాళ్ళ ఆలోచనలను కనీసం పరిగణలోకి తీసుకోకుండా కేంద్ర ప్రభుత్వం తమకు తామే సిద్ధపాటు చేసిన నూతన విద్యా విధానాలను రాష్ట్ర ప్రభుత్వాలపై రుద్ది ఆయా రాష్ట్రాల్లోని విశ్వవిద్యాలయాలను కేంద్రం చెప్పు చేతుల్లో కేంద్రం గుప్పిట్లో పెట్టుకోవడానికి ఎన్నో రకాల ఒత్తిడితో కూడిన రాజకీయాలను చేస్తుందని మండిపడ్డారు. అందులో ప్రధానంగా రాష్ట్ర పరిధిలో నిర్వహించుకోవాల్సిన నీట్ రాత పరీక్ష విధానాలను సెంట్రల్ పరిధిలోనికి తీసుకొని కేవలం నాలుగు సంవత్సరాల్లోనే మూడుసార్లు ప్రశ్నపత్రాలను లీక్ చేస్తూ ఫలితాల విషయంలో అడ్డదారి విధానాన్ని ప్రవేశపెట్టడం వల్ల ముక్కుపచ్చలారని విద్యార్థులు చనిపోవాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి అన్నారు. నిజాయితీగా ర్యాంకులు సాధించిన విద్యార్థులు ప్రశ్నాపత్రాలు లీకేజీలతో మనస్థాపన చెంది నీట్ పరీక్షలకు దూరంగా ఉన్నారని గుర్తు చేశారు. అలాగే ఇంజనీరింగ్ విభాగాలలో ఫార్మసీ విభాగాలలో సాంకేతిక కోర్సుల విభాగాలలో ఇదే రకమైన దాడిని కొనసాగిస్తూ న్యూ ఎడ్యుకేషన్ పాలసీని విశ్వవిద్యాలయాలపై రుద్దుతూ కేంద్ర ప్రభుత్వానికి మద్దతు తెలిపే విధంగా ఆధిపత్యాన్ని చలాయించే రాజకీయాలను బలవరుచుకుంటున్నారని మండిపడ్డారు. ఇప్పటివరకు 12 సంవత్సరాలుగా సెంట్రల్ విద్య విశ్వవిద్యాలయాలలో కొనసాగుతున్న విద్యా విధానాల పట్ల కేంద్ర ప్రభుత్వ చిత్తశుద్ధిని నిరూపించుకోవడం కోసం సెంట్రల్ విశ్వవిద్యాలయాలలో కొనసాగుతున్న విద్యా విధానాలపై శ్వేత పత్రం విడుదల చేయాల్సిన అవసరం ఉందని డిమాండ్ చేశారు.



పాత విద్యావిధానానికి నూతన విద్యా విధానానికి మధ్య తేడాను తెలియజేస్తూ నూతన విద్యా విధానం వల్ల పేద విద్యార్థులకు ఏ విధమైనటువంటి సౌకర్యాలు మెరుగుపడగలిగినాయో కేంద్ర విద్యా శాఖ మంత్రి దేశంలోని మేధావులకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత ఉందన్నారు.

అరాచక శక్తుల ఆస్తుల సంపాదన.

దేశంలో విద్యాసంస్థల పేరిట వేలాది కోట్లు పక్షలాది కోట్లు సంపాదించడానికి సునాయసమైన మార్గాలను ఎంచుకొని వాటితో రాజకీయపరమైన సత్సంబంధాలు కలిగి ఉంటే విద్యాసంస్థల ఏర్పాటుకు విద్యాసంస్థల కొనసాగింపుకు డోకానే ఉండదు అని భావిస్తున్న అరాచక శక్తులన్నీ విద్యా వ్యవస్థను ఆస్తుల దోపిడీకి మాత్రమే నడుపుతున్నారని అలాంటి విద్యా సంస్థలకు జాతీయ విద్యా విధానంతో ఏ విధమైనటువంటి సంబంధం లేదని నూతన విద్యా విధానంలోని అంశాలను ఏమాత్రం పట్టించుకోకుండా విద్యాసంస్థలు నడుపుతున్న అరాచక శక్తులే ప్రైవేట్ విశ్వవిద్యాలయాల రూపంలో కేంద్ర విద్యా విధానాన్ని శాసించగలుగుతున్నారని స్వయం ప్రతిపత్తిక కలిగిన ప్రభుత్వ విశ్వవిద్యాలయాలపై కేంద్రం విధిస్తున్న కఠినమైన నిర్ణయాలతో కూడిన విద్యా విధానంలో ఇరుక్కుపోయి నరకయాదన పడుతుంటే మధ్యస్థంగా ఏర్పాటు చేయబడిన ప్రైవేటు యూనివర్సిటీలన్నీ, కేంద్ర విశ్వవిద్యాలయాలన్నీ రాజకీయ వ్యాపారాలు, విద్యా వ్యాపారాలతో రెచ్చిపోతూ దేశంలోని విద్యా విధానాలను తమ గుప్పిట్లో పెట్టుకుంటున్నారని మండిపడ్డారు. బిజెపి ప్రభుత్వం అధికారంలో లేని రాష్ట్రాలలో కొన్ని రాష్ట్రాలు విద్యాసంస్థల అభివృద్ధి కోసం తీవ్రమైన పాటుపడుతుంటే అలాంటి విద్యా సంస్థలలో పనిచేస్తున్న ఉన్నతాధికారులు కేంద్ర ప్రభుత్వ పరిధిలోని రాజకీయ నాయకుల కొమ్ముకాస్తూ అన్ని విశ్వవిద్యాలయాలలో ఆర్ఎస్ఎస్ బిజెపి ఆజ్ఞాపించిన పద్ధతులను అనుసరిస్తూ వాటిని ఆయా విద్యాసంస్థలలో అమలు పరచడం కోసం రాజకీయ దుర్మార్గాలకు పాల్పడుతూ అత్యంత నమ్మకంతో అధికార పదవులను కట్టబెట్టిన ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రులకు విద్యాశాఖ మంత్రులకు వెన్నుపోటు పొడుస్తూ ఇంచుమించు రాజకీయ వ్యభిచారానికి పాల్పడుతున్నట్లుగా అధికారుల వ్యక్తిగత స్వభావం బట్టబయలు చేస్తుందన్నారు. కేంద్ర మంత్రులతో ఆయా విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న అరాచక శక్తులతో సత్సంబంధాలు కలిగి ఉంటే అధికారుల అవినీతిని అధికారుల అక్రమాలను ఎవడు ప్రశ్నించలేడని వాటన్నిటితోపాటు విద్యార్థులను విద్యాపరమైన విధానాలను ఎంతలా నాశనం చేసిన ఎవరూ పట్టించుకోరని ఆలోచనతో ముందుకు సాగుతున్నారని అదే సందర్భంలో ఆయా రాష్ట్ర పరిధిలోని ప్రభుత్వ వ్యతిరేక విధానాలను జీవితాలను సర్వనాశనం చేస్తున్నారని అన్నారు. నూతన విద్యా విధానాలను విద్యా బోధనలను విద్యా పాఠ్యాంశాలను సిద్ధపరచడంలో ఎందుకు పనికిరాని మేధావులంతా సొంత విశ్వవిద్యాలయాలను ఏ విధంగా నాశనం చేయాలో అనే అంశాలపై మాత్రమే దృష్టి సారిస్తూ పేద విద్యార్థులను విద్యకు దూరం చేస్తూ ప్రైవేటు కార్పొరేట్ సంస్థల కన్నా అధికమైన ఫీజులను ప్రభుత్వ విశ్వవిద్యాలయాలలో వసూళ్లు చేస్తున్నారని వాటి వల్ల పేద విద్యార్థులు చదువులకు దూరమై కూలి పనులు చేసుకోవాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి అన్నారు. ఏది ఏమైనా నూతన విద్యా విధానం పేద విద్యార్థుల జీవితాలపై పిడుగుల్లాంటి ఫీజుల భారాన్ని మోపి విద్యకు దూరం చేయడమే కాకుండా దేశవ్యాప్తంగా పేదరికాన్ని పెంచి పోషిస్తుందని తీవ్రంగా హెచ్చరించారు. ఏ విద్యా విధానమైనా రాష్ట్ర పరిధిలో కొనసాగుతున్న ప్రభుత్వాల అనుమతితో మాత్రమే ఆయా రాష్ట్ర పరిధిలోని విశ్వవిద్యాలయాలలో విద్యా చట్టాలను విద్యా నియమాలను విద్యా పాఠ్యాంశాలను విద్యాపరమైన అభివృద్ధిని విద్యాపరమైన నిధుల సమీకరణను కొనసాగించుకోవడానికి వెసులుబాటులను కల్పించాలని లేనియెడల కేంద్ర విశ్వవిద్యాలయాలలో కొనసాగుతున్న దరిద్రపు విద్యావిధానాలు రాష్ట్ర పరిధిలో కొనసాగించబడే విశ్వవిద్యాలయాలలోనికి పాకిపోయి విద్యారూపురేఖలను ఫీజుల రూపురేఖలుగా మార్చి విశ్వవిద్యాలయాలను విద్యాసంస్థలను సమూలంగా నాశనం చేయగలవని భావించాల్సి ఉంటుందన్నారు.

డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో యువత కీలక పాత్ర పోషించాలి

యువతకు వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత పిలుపు
కాకతీయ వైద్య కళాశాల ఆధ్వర్యంలో హెల్త్ రన్, హెల్త్ వాక్.. 600 మంది విద్యార్థుల భాగస్వామ్యం





వరంగల్, నవంబర్ 11(జై భీమ్ క్రైమ్ న్యూస్)

డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో యువత కీలక పాత్ర పోషించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, ఐపీఎస్ పిలుపునిచ్చారు. మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, డ్రగ్స్ నిర్మూలనకు సమాజంలోని అన్ని వర్గాలు బాధ్యతగా ముందుకు రావాలని సూచించారు. వరంగల్‌లోని కాకతీయ వైద్య కళాశాల వార్షికోత్సవాలు 'ఉత్కర్ష్-2026'లో భాగంగా నవంబర్ 11 నుంచి 17వ తేదీ వరకు నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో భాగంగా, నశా ముక్త్ భారత్ అభియాన్‌పై అవగాహన కల్పించేందుకు బుధవారం హెల్త్ రన్, హెల్త్ వాక్ నిర్వహించారు. ఉదయం 6:30 గంటలకు కాకతీయ వైద్య కళాశాల నుంచి హనుమకొండ పోలీస్ హెడ్‌క్వార్టర్స్ వరకు జరిగిన ఈ కార్యక్రమానికి సీపీ ఎన్. శ్వేత ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, తెలంగాణలో ప్రముఖ విద్యాసంస్థగా గుర్తింపు పొందిన కాకతీయ వైద్య కళాశాల విద్యార్థులు డ్రగ్స్ వ్యతిరేక సందేశాన్ని సమాజంలోని అన్ని వర్గాలకు, ముఖ్యంగా యువతకు చేరవేయడం అభినందనీయమన్నారు. మాదకద్రవ్యాల నిర్మూలన కేవలం పోలీసు శాఖ బాధ్యత మాత్రమే కాదని, ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా భావించి ఈ ఉద్యమంలో భాగస్వాములు కావాలని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులతో డ్రగ్స్ వ్యతిరేక ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం సీపీ ఆధ్వర్యంలో హెల్త్ రన్, హెల్త్ వాక్ కొనసాగింది. మార్గమధ్యంలోని సీపీఓ జంక్షన్‌లో వైద్య కళాశాల విద్యార్థులు నాటకాలు, నృత్య ప్రదర్శనల ద్వారా మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలను ప్రజలకు వివరించారు. పోలీస్ హెడ్‌క్వార్టర్స్ పరేడ్ గ్రౌండ్‌లో విద్యార్థులంతా 'సే నో టు డ్రగ్స్' నినాదంతో మానవహారం ఏర్పాటు చేసి డ్రగ్స్‌కు వ్యతిరేకంగా తమ ఐక్యతను, సంకల్పాన్ని చాటారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ జోన్ డీసీపీ ధార కవిత, వరంగల్ ఇన్‌చార్జి ఏసీపీ నరసింహారావు, హనుమకొండ, మట్టెవాడ ఇన్‌స్పెక్టర్లు మచ్చ శివకుమార్, కర్ణాకర్, డ్రగ్ కంట్రోల్ టీమ్ ఇన్‌స్పెక్టర్ సాయిరమణ, కాకతీయ వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి. మోహన్ దాస్, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ ప్రవీణ్, హెల్త్ రన్ కోఆర్డినేటర్లు షణ్ముఖ్, వసంత్, కాకతీయ వైద్య కళాశాల, ప్రభుత్వ నర్సింగ్ కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. మొత్తం సుమారు 600 మంది ఈ కార్యక్రమంలో భాగస్వాములయ్యారు.

ఏసీపీని మర్యాదపూర్వకంగా కలిసిన డా. బరిగెల శివ

వర్ధన్నపేట ఏసీపీ ఆంబాటి నరసన్నకు ఆత్మీయ సన్మానం
అంబేద్కర్ ఆశయాల ప్రచారంపై ఇరువురి చర్చ
రాజ్యాంగ విలువలు, సామాజిక న్యాయంపై అవగాహన అవసరం
పరిశోధనాత్మక జర్నలిజం కృషికి ఏసీపీ ప్రశంసలు
ప్రజాప్రయోజన కార్యక్రమాలు మరింత విస్తరించాలని ఆకాంక్ష



రాయపర్తి, నవంబరు 11 (జై భీమ్ న్యూస్):

వర్ధన్నపేట అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ఏసీపీ) ఆంబాటి నరసన్నను డా. బరిగెల శివ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఏసీపీ ఆంబాటి నరసన్నకు ఆత్మీయ సన్మానం చేసి గౌరవం తెలిపారు. అనంతరం సామాజిక చైతన్యం, రాజ్యాంగ విలువలు, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలు, సమానత్వం, సామాజిక న్యాయం తదితర అంశాలపై ఇరువురి మధ్య ఆత్మీయ చర్చ జరిగింది. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జీవిత చరిత్ర, ఆలోచనలు, ఆశయాలు, రాజ్యాంగ స్ఫూర్తిని ప్రపంచవ్యాప్తంగా ప్రజలకు పరిచయం చేయాలనే లక్ష్యంతో డా. బరిగెల శివ చేస్తున్న కృషిని ఏసీపీ ఆంబాటి నరసన్న అభినందించారు. అంబేద్కర్ సామాజిక ఉద్యమాలు, అణగారిన వర్గాల హక్కులు, రాజ్యాంగం వంటి అరాలపై పరిశోధనాత్మకంగా అధ్యయనం చేసి ప్రజలకు సమాచారాన్ని అందించడం అభినందనీయమని పేర్కొన్నారు. జర్నలిజం రంగంలో ప్రజా సమస్యలకు ప్రాధాన్యతనిస్తూ, సామాజిక సమస్యలను వెలుగులోకి తీసుకువస్తూ, పరిశోధనాత్మక వార్తలు, విశ్లేషణల ద్వారా వాస్తవాలను ప్రజలకు చేరవేయడంలో చేస్తున్న ప్రయత్నాలను ప్రశంసించారు. మీడియా కేవలం వార్తలను అందించే సాధనం మాత్రమే కాకుండా సమాజంలో చైతన్యం తీసుకువచ్చే శక్తివంతమైన వేదిక అని, అంబేద్కర్ ఆశయాలను యువతకు పరిచయం చేయడంతో పాటు రాజ్యాంగ హక్కులపై ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. డా. బరిగెల శివ భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని, సామాజిక, పరిశోధనాత్మక, మీడియా రంగాల్లో మరిన్ని ప్రజాప్రయోజన కార్యక్రమాలు చేపట్టి సమాజానికి సేవలందించాలని ఏసీపీ ఆంబాటి నరసన్న ఆకాంక్షించారు.

బీసీ హక్కుల సాధన సమితి జిల్లా సోషల్ మీడియా కన్వీనర్‌గా మచ్చ రమేష్

తిరుమలాయపల్లిలో ఘనంగా ఆత్మీయ సన్మానం
సామాజిక సేవకుడు జీనుగు వేమన్ రెడ్డి, జై భీమ్ టీవీ చైర్మన్ డా. బరిగెల శివ చేతుల మీదుగా సత్కారం

(జై భీమ్ న్యూస్) రాయపర్తి నవంబర్ 11

వరంగల్ జిల్లా రాయపర్తి మండలం తిరుమలాయపల్లి గ్రామానికి చెందిన మచ్చ రమేష్ బీసీ హక్కుల సాధన సమితి వరంగల్ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్‌గా నియమితులయ్యారు. బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర, జిల్లా అధ్యక్షులు తాటిపాముల వెంకట్ రాములు, జిల్లా కన్వీనర్ చింతకింది కుమారస్వామి ఆధ్వర్యంలో ఆయనను ఈ పదవికి ఎంపిక చేశారు. ఈ సందర్భంగా బుధవారం తిరుమలాయపల్లి గ్రామంలో మచ్చ రమేష్‌ను గ్రామ ప్రముఖులు, వివిధ సంఘాల నాయకులు ఘనంగా సన్మానించారు. కులమతాలకు అతీతంగా పేదలు, నిరుపేదలు, ఆపదలో ఉన్నవారికి అండగా నిలుస్తూ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న సామాజిక సేవకుడు జీనుగు వేమన్ రెడ్డి, రాయపర్తి మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు ముద్రబోయిన వెంకటేశ్వర్లు, జై భీమ్ టీవీ ఫౌండర్ అండ్ చైర్మన్ డా. బరిగెల శివ మచ్చ రమేష్‌ను శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బీసీల హక్కుల పరిరక్షణకు, సామాజిక న్యాయ సాధనకు యువత ముందుకు రావాల్సిన



అవసరం ఉందన్నారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా సమాజంలోని అన్ని వర్గాలకు సమాన అవకాశాలు కల్పించేందుకు కృషి చేయాలని ఆకాంక్షించారు. బీసీ సమాజం ఎదుర్కొంటున్న సమస్యలను సోషల్ మీడియా ద్వారా ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లడంలో మచ్చ రమేష్ కీలక పాత్ర పోషించాలని సూచించారు. అనంతరం మచ్చ రమేష్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో జిల్లా సోషల్ మీడియా కన్వీనర్‌గా బాధ్యతలు అప్పగించిన బీసీ హక్కుల సాధన సమితి నాయకత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. బీసీల హక్కులు, సంక్షేమం, సామాజిక న్యాయం కోసం నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు. తనను ఆత్మీయంగా సన్మానించిన జీనుగు వేమన్ రెడ్డి, ముద్రబోయిన వెంకటేశ్వర్లు, డా. బరిగెల శివతో పాటు గ్రామ పెద్దలు, నాయకులు, మిత్రులందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు వశపాక ఎల్లయ్య, రాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుడి రామచంద్రారెడ్డి, వార్డు సభ్యులు భాషపాక ఎల్లయ్య, వశపాక నరసయ్య, బరిగెల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

వైద్య విద్యార్థులపై విచక్షణ దాడి

















కోఠిలో ఉద్రిక్తత.. ఎఫ్ఎంజి వైద్యులపై పోలీసుల చర్య!
స్టైపెండ్ సమానత్వం, పెండింగ్ బకాయిల కోసం 34 రోజులుగా ఆందోళన
వైద్య విద్యార్థులను వేధిస్తున్నారు.
విద్యార్థుల ఫీజుల బకాయిలను తక్షణమే చెల్లించాలి.
దాడులు చేయించడం ప్రభుత్వ వైఫల్యం.

హైదరాబాద్ జై భీమ్ డెస్క్ :-

హైదరాబాద్ కోఠిలోని తెలంగాణ మెడికల్ కౌన్సిల్ కార్యాలయం ఎదుట ఎఫ్ఎంజి వైద్యులు చేపట్టిన నిరసన ఉద్రిక్తతకు దారితీసింది. తమ డిమాండ్ల సాధన కోసం ఆందోళన చేస్తున్న వైద్యులను పోలీసులు ఈడ్చుకెళ్లడంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. స్టైపెండ్‌లో సమానత్వం కల్పించాలని, నెలకు రూ.29,792 చెల్లించాలని, 2026 జనవరి నుంచి పెండింగ్‌లో ఉన్న బకాయిలను వెంటనే విడుదల చేయాలని ఎఫ్ఎంజి వైద్యులు డిమాండ్ చేస్తున్నారు. గత 34 రోజులుగా ఆందోళన కొనసాగిస్తుండగా, ఆరు రోజులుగా రిలే నిరాహార దీక్షలు చేపడుతున్నారు. తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కారమయ్యే వరకు పోరాటం ఆపేది లేదని వైద్యులు స్పష్టం చేస్తున్నారు. వైద్యుల సమస్యలను చర్చల ద్వారా పరిష్కరించాల్సిన సమయంలో పోలీసుల చర్యలు ఉద్రిక్తతకు కారణమయ్యాయి. ప్రభుత్వం స్పందించి ఎఫ్ఎంజి వైద్యుల సమస్యలను పరిష్కరించాలని నిరసనకారులు కోరుతున్నారు.

టీజీపీఎస్సీ చైర్మన్ బుర్రా వెంకటేశంను మర్యాదపూర్వకంగా కలిసిన హనుమకొండ కలెక్టర్ చాహత్ బాజ్ పాయి



హన్మకొండ, నవంబర్ 11(జై భీమ్ న్యూస్)

తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) చైర్మన్ బుర్రా వెంకటేశంను హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. హనుమకొండలోని ఆర్ అండ్ బి అతిథి గృహం వద్ద జరిగిన ఈ భేటీలో కలెక్టర్ చైర్మన్ బుర్రా వెంకటేశంను కలిసి పుష్పగుచ్ఛానికి బదులుగా మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా ఆయనను మర్యాదపూర్వకంగా సత్కరించారు.

విద్యారంగ అభివృద్ధికి మౌలానా అబుల్ కలాం ఆజాద్ సేవలు చిరస్మరణీయం

ఆయన ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి
జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద





వరంగల్, నవంబర్ 11(జై భీమ్ న్యూస్)

భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రిగా దేశ విద్యారంగ అభివృద్ధికి విశేష కృషి చేసిన మహనీయుడు మౌలానా అబుల్ కలాం ఆజాద్ సేవలు చిరస్మరణీయమని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని విద్యారంగ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. బుధవారం వరంగల్ జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకల్లో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆజాద్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. 1888 నవంబర్ 11న మక్కాలో జన్మించిన మౌలానా అబుల్ కలాం ఆజాద్ భారత స్వాతంత్ర్య ఉద్యమంలో కీలక పాత్ర పోషించడంతో పాటు, స్వాతంత్ర్యం అనంతరం దేశ విద్యావ్యవస్థ పటిష్టతకు బలమైన పునాదులు వేశారని కొనియాడారు. విద్యావంతమైన సమాజ నిర్మాణమే దేశ అభివృద్ధికి మార్గమని పేర్కొంటూ, ఆయన ఆశయాల సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సూచించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎల్. కిషోర్ కుమార్ మాట్లాడుతూ.. విద్య ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉండాలని మౌలానా అబుల్ కలాం ఆజాద్ బలంగా విశ్వసించారని తెలిపారు. విద్య ద్వారానే సమాజంలో మార్పు, దేశంలో అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. దేశ భవిష్యత్తు తరగతి గదుల్లోనే రూపుదిద్దుకుంటుందని భావించి, ఉన్నత విద్య, సాంకేతిక విద్య, పరిశోధన రంగాల అభివృద్ధికి ఆయన విశేష ప్రాధాన్యతనిచ్చారని గుర్తుచేశారు. దేశ పురోగతికి ఆయన చేసిన సేవలు ఎప్పటికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి రమేష్, జిల్లా విద్యాశాఖ అధికారి ప్రశాంత్ రెడ్డి, ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి శ్రీధర్ సుమన్, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయిని మర్యాదపూర్వకంగా కలిసిన ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ పవన్

ఖేలో ఇండియా యూత్ గేమ్స్ పర్యవేక్షణ బాధ్యతలు చేపట్టనున్న పవన్‌కు కలెక్టర్ శుభాకాంక్షలు

హన్మకొండ, నవంబర్ 11(జై భీమ్ న్యూస్)



హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయిని ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ ఎం. పవన్ బుధవారం జిల్లా కలెక్టరేట్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్‌కు మొక్కను అందజేశారు. హనుమకొండలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో డిసెంబర్ నెలలో నిర్వహించనున్న ఖేలో ఇండియా యూత్ గేమ్స్ పర్యవేక్షణ నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ పవన్‌ను నియమించింది. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్‌ను కలిసి తన బాధ్యతల గురించి వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి పవన్‌కు శుభాకాంక్షలు తెలియజేసి, క్రీడా పోటీల నిర్వహణ పర్యవేక్షణ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని ఆకాంక్షించారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా
Jai Bheem TV
సామాన్యుడి ఆయుధంగా

ఘనంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు

ఆజాద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్

కాకినాడ, నవంబర్ 11(జై భీమ్ న్యూస్)



భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రి, ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలను కాకినాడ జిల్లా పోలీసు కార్యాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఆజాద్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. 1888 నవంబర్ 11న జన్మించిన మౌలానా అబుల్ కలాం ఆజాద్ గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడిగా, విద్యావేత్తగా, రచయితగా, పాత్రికేయుడిగా దేశానికి విశేష సేవలందించారని కొనియాడారు. బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా స్వాతంత్ర్య ఉద్యమంలో చురుకుగా పాల్గొని, దేశ ఐక్యత, సమగ్రత, మత సామరస్యం కోసం నిరంతరం కృషి చేశారని తెలిపారు. స్వతంత్ర భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించిన ఆజాద్ విద్యారంగ అభివృద్ధికి విశేష కృషి చేశారని పేర్కొన్నారు. ఐఐటీలు, విశ్వవిద్యాలయాల అభివృద్ధితో పాటు సాంకేతిక విద్య విస్తరణకు బలమైన పునాదులు వేశారని గుర్తుచేశారు.

ఆయన జన్మదినమైన నవంబర్ 11ను దేశవ్యాప్తంగా జాతీయ విద్యా దినోత్సవంగా నిర్వహించుకోవడం విద్యారంగానికి ఆయన అందించిన సేవలకు నిదర్శనమని అన్నారు. దేశానికి చేసిన విశేష సేవలకు గుర్తింపుగా 1992లో మరణానంతరం భారతరత్న పురస్కారంతో గౌరవించబడ్డారని తెలిపారు. ఆయన దేశభక్తి, విద్యా దృక్పథం, జాతీయ సమైక్యతా భావం నేటి తరానికి ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. అనంతరం పోలీసు అధికారులు, సిబ్బందికి జిల్లా ఎస్పీ స్వయంగా స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఏఆర్ ఎస్ శ్రీనివాసరావు, ఎస్బీ డీఎస్పీ కేవీవీ సత్యనారాయణ, డీటీఆర్‌బీ ఇన్‌స్పెక్టర్ బి. రాజశేఖర్, ఐటీ కోర్ ఇన్‌స్పెక్టర్ డి. దుర్గా శేఖర్ రెడ్డి, డీసీఆర్‌బీ ఇన్‌స్పెక్టర్ వి. శ్రీనివాసరావు, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ ఎం. నరసింహమూర్తి, ఎస్బీ ఎస్సై శోభన్ కుమార్, పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొని నివాళులర్పించారు.

కాంగ్రెస్ పార్టీపై జీవితాంతం అభిమానం.. ముద్రబోయిన ముత్తయ్యకు అశ్రునివాళి



రాయపర్తి(జై భీమ్ న్యూస్)

గ్రామస్తుల సహకారంతో దశదినకర్మ కార్యక్రమం.. హాజరైన జీనుగు వేమన్ రెడ్డి, డాక్టర్ బరిగెల శివతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు ముద్రబోయిన ముత్తయ్య దశదినకర్మ కార్యక్రమాన్ని కుటుంబ సభ్యులు, గ్రామస్తుల సహకారంతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జీనుగు వేమన్ రెడ్డి, డాక్టర్ బరిగెల శివ హాజరై ముత్తయ్యకు నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ముత్తయ్యతో తమకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ భావోద్వేగానికి గురయ్యారు. మంచి మనసున్న వ్యక్తిగా, నిరంతరం కష్టపడే మనిషిగా గ్రామంలో ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉండేదని తెలిపారు. చిన్నా పెద్దా అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ అందరితో కలిసిమెలిసి ఉండేవారని గుర్తుచేసుకున్నారు. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీపై ఆయనకు ఎంతో అభిమానం ఉండేదని, చివరి శ్వాస వరకు మూడు రంగుల కాంగ్రెస్ జెండాను అభిమానించారని గ్రామస్తులు పేర్కొన్నారు. పార్టీ పట్ల ఆయనకున్న అనుబంధాన్ని, మంచితనాన్ని గుర్తుచేసుకుంటూ కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్తులు కన్నీరుమున్నీరయ్యారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముద్రబోయిన వెంకటేశ్వర్లు, గ్రామ పార్టీ అధ్యక్షుడు వశపాక ఎల్లయ్య, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు గుడి రామచంద్రరెడ్డి, గోవర్ధన్ రెడ్డి, సోమిరెడ్డి మచ్చ కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు. కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై ముత్తయ్యకు అశ్రునివాళులు అర్పించారు. మంచి మనసున్న వ్యక్తిని కోల్పోవడం కుటుంబానికి, గ్రామానికి తీరని లోటని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన జ్ఞాపకాలు ఎప్పటికీ తమ మనసుల్లో నిలిచిపోతాయని తెలిపారు.

నవంబర్ 11న తమ్మిడికుంట చెరువు ప్రారంభోత్సవం.. సీఎం రేవంత్ రెడ్డి రాక

రామంతాపూర్ చెరువు అభివృద్ధిలో గుడిసెలు కోల్పోయిన 34 మందికి ఇందిరమ్మ ఇళ్ల పత్రాల పంపిణీ



హైద్రాబాద్, నవంబర్ 10(జై భీమ్ న్యూస్)

మాదాపూర్‌లో హైడ్రా ఆధ్వర్యంలో సర్వాంగ సుందరంగా పునరుద్ధరించిన తమ్మిడికుంట చెరువు ప్రారంభోత్సవానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నవంబర్ 11న హాజరుకానున్నారు. బుధవారం సాయంత్రం 6 గంటలకు ముఖ్యమంత్రి చేతుల మీదుగా చెరువును ప్రారంభించేందుకు హైడ్రా అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. చెరువు అభివృద్ధిలో భాగంగా ఎఫ్‌టీఎల్ పరిధిలో గుడిసెలు కోల్పోయిన పేదలకు ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను అందజేయనున్నారు. ముందుగా ఉప్పల్ నియోజకవర్గంలోని రామంతాపూర్ పెద్ద చెరువు అభివృద్ధి పనుల్లో గుడిసెలు కోల్పోయిన 34 మందికి ముఖ్యమంత్రి ఇందిరమ్మ ఇళ్ల పత్రాలను పంపిణీ చేయనున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు మంత్రులు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొననుండగా, తమ్మిడికుంట చెరువు అభివృద్ధికి సహకరించిన సినీ నటుడు అక్కినేని నాగార్జున గౌరవ అతిథిగా హాజరుకానున్నారు. హాస్య నటుడు శివారెడ్డి బృందం నిర్వహించే ఆర్కెస్ట్రా కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. ప్రారంభోత్సవం అనంతరం ఏర్పాటు చేసిన సభలో ముఖ్యమంత్రి ప్రసంగించనున్నారు. హైడ్రా అభివృద్ధి పనులతో తమ్మిడికుంట చెరువు రూపురేఖలు పూర్తిగా మారిపోయాయి. గతంలో మురుగునీరు, నిర్మాణ వ్యర్థాలు, చెత్త, బయోమెడికల్ వ్యర్థాల డంపింగ్ యార్డుగా మారి దుర్గంధభరితంగా ఉన్న చెరువు పరిసరాలు ప్రస్తుతం ఆహ్లాదకరమైన వాతావరణాన్ని సంతరించుకున్నాయి. చెరువులో పేరుకుపోయిన పూడికను 30 వేలకుపైగా ట్రక్కుల ద్వారా తొలగించడంతో పరిసర ప్రాంతాల్లో దుర్వాసన సమస్య తగ్గింది. చెరువు చుట్టూ 1.6 కిలోమీటర్ల మేర వాకింగ్ పాత్‌వే, ఆధునిక ఓపెన్ జిమ్, పిల్లల ఆటస్థలాన్ని ఏర్పాటు చేశారు. సందర్శకులు సేదతీరేందుకు ప్రత్యేక వేదికలు నిర్మించడంతో పాటు వాటి మధ్యలో 60 ఏళ్ల బోన్సాయ్ మొక్కను ప్రత్యేక ఆకర్షణగా ఏర్పాటు చేశారు. చెరువు పరిసరాల్లో వేలాది మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందించారు. వర్షాకాలంలో వరద నీటి నియంత్రణకు, భూగర్భ జలాల పెంపునకు దోహదపడేలా చెరువును అభివృద్ధి చేశారు. పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యమిస్తూ చేపట్టిన ఈ పనులతో తమ్మిడికుంట చెరువు ఆహ్లాదకరమైన ప్రజావినియోగ ప్రాంతంగా రూపుదిద్దుకుంది.

విశ్వవిద్యాలయ క్యాంపస్‌ను మరింత హరితవంతంగా తీర్చిదిద్దుతాం

పర్యావరణ పరిరక్షణకు ఆదర్శంగా కాకతీయ విశ్వవిద్యాలయం నిలవాలి: ఉపకులపతి ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి





వరంగల్, నవంబర్ 11(జై భీమ్ న్యూస్)

కాకతీయ విశ్వవిద్యాలయ క్యాంపస్‌ను మరింత హరితవంతంగా తీర్చిదిద్ది, పర్యావరణ పరిరక్షణకు ఆదర్శంగా నిలుపుతామని విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి అన్నారు. విశ్వవిద్యాలయ సోషియాలజీ విభాగం పరిసరాల్లో అవెన్యూ ప్లాంటేషన్ కార్యక్రమం ఆధ్వర్యంలో నిర్వహించిన మొక్కలు నాటే కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఉపకులపతి మాట్లాడుతూ, విశ్వవిద్యాలయ అభివృద్ధిలో భాగంగా చేపడుతున్న వివిధ నిర్మాణ పనుల కారణంగా తొలగించిన చెట్లకు అనుగుణంగా, వాటి నిష్పత్తిలో పెద్ద ఎత్తున కొత్త మొక్కలు నాటుతున్నట్లు తెలిపారు. పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా వివిధ స్వచ్ఛంద సంస్థల సహకారంతో ఈ కార్యక్రమాన్ని విస్తృతంగా చేపడుతున్నామని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో వరంగల్ నగరానికి స్వచ్ఛమైన గాలిని అందించే హరిత ప్రదేశంగా కాకతీయ విశ్వవిద్యాలయం రూపుదిద్దుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉద్యోగులు భాగస్వాములై మొక్కల పెంపకం, సంరక్షణకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. మొక్కల పెంపకానికి జిల్లా అటవీ శాఖ అధికారులు అందిస్తున్న సహకారం అభినందనీయమని అన్నారు. జిల్లా అటవీ అధికారి (డీఎఫ్ఓ) ముకుంద రెడ్డి మాట్లాడుతూ, విశ్వవిద్యాలయ అవసరాలకు అనుగుణంగా వివిధ రకాల మొక్కలతో పాటు అరుదైన వృక్ష జాతులను సైతం అందించేందుకు అటవీ శాఖ తరఫున పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం, ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ ఆచార్య బి. వెంకట్రామరెడ్డి, పాలక మండలి సభ్యులు డాక్టర్ బి. రమ, డాక్టర్ చిర్రా రాజు, కే. అనితా రెడ్డి, సోషియాలజీ విభాగాధిపతి ఆచార్య ఎం. స్వర్ణలత, అవెన్యూ ప్లాంటేషన్ ఇన్‌ఛార్జ్ డాక్టర్ బి. వెంకట గోపినాథ్ తదితరులు పాల్గొన్నారు. వీరితో పాటు పలువురు అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు మొక్కలు నాటే కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు.

ఘనంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ 138వ జయంతి వేడుకలు

స్వాతంత్ర్య సమరయోధుడిగా, విద్యావేత్తగా దేశానికి ఆజాద్ విశేష సేవలు -- జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి



రాజమహేంద్రవరం, నవంబర్ 11(జై భీమ్ న్యూస్)

మౌలానా అబుల్ కలాం ఆజాద్ 138వ జయంతి, జాతీయ విద్యా దినోత్సవం, మైనారిటీ సంక్షేమ దినోత్సవ వేడుకలను బుధవారం రాజమహేంద్రవరంలోని బొమ్మూరు కలెక్టరేట్‌లో జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మౌలానా అబుల్ కలాం ఆజాద్ స్వాతంత్ర్య సమరయోధుడిగా, గొప్ప విద్యావేత్తగా, జాతీయ నాయకుడిగా దేశానికి విశేష సేవలందించారని కొనియాడారు. స్వాతంత్ర్య ఉద్యమంలో చురుకుగా పాల్గొనడంతో పాటు, స్వతంత్ర భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రిగా విద్యారంగ అభివృద్ధికి బలమైన పునాదులు వేశారని తెలిపారు. దేశంలోని ప్రతి చిన్నారికి విద్య అందుబాటులో ఉండాలనే లక్ష్యంతో ఉచిత, నిర్బంధ విద్యకు ప్రాధాన్యతనిచ్చారని పేర్కొన్నారు. జాతీయ సమైక్యత, మతసామరస్యం, విద్యాభివృద్ధి కోసం ఆయన చేసిన కృషి నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. 1888 నవంబర్ 11న మక్కాలో జన్మించిన ఆజాద్ తన రచనలు, పత్రికల ద్వారా ప్రజల్లో జాతీయ చైతన్యాన్ని పెంపొందించారని, హిందూ-ముస్లిం ఐక్యత కోసం విశేషంగా కృషి చేశారని కలెక్టర్ గుర్తుచేశారు. దేశానికి ఆయన అందించిన సేవలకు గుర్తింపుగా భారత ప్రభుత్వం 1992లో మరణానంతరం భారతరత్న పురస్కారంతో గౌరవించిందని తెలిపారు. ఆయన జన్మదినమైన నవంబర్ 11ను జాతీయ విద్యా దినోత్సవంగా నిర్వహించుకోవడం గర్వకారణమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ వక్ఫ్ ఇన్‌స్పెక్టర్ షేక్ అలీషా, ఉర్దూ అకాడమీ ఉద్యోగులు నస్రీన్ ఫాతిమా, జైనులాబుద్దీన్ ఖదీర్, సయ్యద్ బాజీ, రాయల్ మసీదు (పెద్ద మసీదు) ట్రస్ట్ బోర్డు అధ్యక్షుడు ఎస్.ఏ. కరీమ్‌తో పాటు వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొని మౌలానా అబుల్ కలాం ఆజాద్‌కు ఘనంగా నివాళులర్పించారు.

ఆటోనగర్‌లో రోడ్డుపై నిలిపిన వాహనాల తొలగింపు..

ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా చర్యలు



వరంగల్, నవంబర్ 11(జై భీమ్ క్రైమ్ న్యూస్)

వరంగల్ నగరంలోని ఆటోనగర్‌లో ట్రాఫిక్ అంతరాయం లేకుండా సజావుగా సాగేందుకు ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. రోడ్డుపై ఇష్టానుసారంగా నిలిపి ఉంచిన వాహనాలను తొలగించి రహదారిని క్లియర్ చేశారు. రోడ్డుపై వాహనాలను నిలిపి ఉంచడం వల్ల సామాన్య ప్రజలకు తీవ్ర అసౌకర్యం కలగడమే కాకుండా ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడుతుందని వాహన యజమానులకు వివరించారు. ఈ సందర్భంగా వాహన యజమానులకు కౌన్సెలింగ్ నిర్వహించి, రహదారులపై వాహనాలను పార్కింగ్ చేయకుండా నిర్దేశిత పార్కింగ్ ప్రదేశాల్లోనే నిలిపి ఉంచాలని సూచించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ పోలీసులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ట్రాఫిక్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ కె. సుజాత పాల్గొని ట్రాఫిక్ క్రమబద్ధీకరణ చర్యలను పర్యవేక్షించారు.

శ్రీ అయ్యప్ప స్వామి దేవస్థానం లో కోటి దీపోత్సవం

నరసరావుపేట : నరసరావుపేట పట్టణంలో కార్తీక మాసం సందర్భంగా10-11-26 రాత్రి 7 గంటల 15 నిమిషాలకు సత్తనపల్లి రోడ్డులో వేంచేసి ఉన్న శ్రీ శ్రీ అయ్యప్ప స్వామి వారి దేవస్థానం నందు దేవస్థానం చైర్మన్ ప్రవళిక సత్యం, రమాదేవి ఆధ్వర్యంలో వారి కుమారుడు, కోడలు, కుమార్తె, అల్లుడు 2 కోట్ల నెయ్యి వత్తులతో కోటి దీపోత్సవం అత్యంత వైభవంగా, కన్నుల పండుగగా భక్తిశ్రద్ధలతో నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో వందలాదిమంది అయ్యప్ప భక్తులు, మహిళలు, పిల్లలు పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందినారు. పూజ నిర్వహణలో దేవస్థానం చైర్మన్ ప్రవళిక సత్యం, కార్యదర్శి గంధం వెంకట సూర్యనారాయణ, కోశాధికారి మైలవరపు ధనంజయ, అయ్యప్ప సేవా భక్తులు కొత్తూరి ప్రసాద్, రమేష్, వెంకొబరావు, చేగు వెంకటేశ్వరరావు, మట్టా ప్రసాద్ ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. వచ్చిన భక్తులందరికీ బిక్ష కార్యక్రమం ఏర్పాటు చేయడమైనది.

ప్రైవేట్ కళాశాలల్లో బయోమెట్రిక్ హాజరు, తరగతుల నిర్వహణపై పర్యవేక్షణ పెంచాలి

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి క్రైస్తవ జన సమితి అధ్యక్షుడు డాక్టర్ మాసారం ప్రేమ్ కుమార్ వినతి

హైద్రాబాద్, నవంబర్ 11(జై భీమ్ న్యూస్)

ఉస్మానియా విశ్వవిద్యాలయం, జేఎన్టీయూ పరిధిలోని అనుబంధ ప్రైవేట్ కళాశాలల్లో బయోమెట్రిక్ హాజరు, ఫిజికల్ రిజిస్ట్రేషన్‌తో పాటు తరగతుల నిర్వహణను పకడ్బందీగా అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని క్రైస్తవ జన సమితి (సీజెఎస్) అధ్యక్షుడు డాక్టర్ మాసారం ప్రేమ్ కుమార్ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని కోరారు. ఈ మేరకు నవంబర్ 11న ముఖ్యమంత్రికి వినతిపత్రం అందజేశారు. ఉస్మానియా, జేఎన్టీయూ విశ్వవిద్యాలయాల పరిధిలోని ప్రైవేట్ ఎంబీఏ, ఎంసీఏ, బీటెక్ తదితర కళాశాలల్లో విద్యార్థుల హాజరు, బయోమెట్రిక్ విధానం, తరగతుల నిర్వహణపై సమర్థవంతమైన పర్యవేక్షణ ఉండాలని కోరారు. జేఎన్టీయూ పరిధిలోని కళాశాలల్లోనూ ఇదే విధానాన్ని అమలు చేయాలని, 2026--2027 విద్యా సంవత్సరంలో మొదటి రెండు నెలలుగా కొనసాగుతున్న పరిస్థితులపై సమీక్షించి తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. యూజీసీ, ఏఐసీటీఈ నిబంధనల ప్రకారం ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, నాన్ టీచింగ్ సిబ్బంది విధులకు హాజరయ్యేలా పర్యవేక్షణ ఉండాలని పేర్కొన్నారు. యూనివర్సిటీల అధికారులు ప్రైవేట్ యాజమాన్యాలపై ప్రత్యేక దృష్టి సారించి విద్యా వ్యవస్థలో క్రమశిక్షణను పెంపొందించాలని సూచించారు. ఇటీవల ఇల్లీగల్ వ్యవహారాలు, ఉప్పరిగూడ ప్రాంతంలోని కొన్ని కళాశాలల్లో విద్యా నిబంధనల ఉల్లంఘనలపై వచ్చిన ఆరోపణలు విద్యా వ్యవస్థలో ఆందోళన కలిగిస్తున్నాయని వినతిపత్రంలో ప్రస్తావించారు. ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని విద్యాశాఖ అధికారులు, యూనివర్సిటీలు సంయుక్తంగా తనిఖీలు నిర్వహించి, నిబంధనలు ఉల్లంఘించే కళాశాలలపై చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రిని కోరారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని నాణ్యమైన విద్య అందేలా ప్రభుత్వం తగిన చర్యలు చేపట్టాలని డాక్టర్ మాసారం ప్రేమ్ కుమార్ విజ్ఞప్తి చేశారు.



ప్రతి మనిషిలో మార్పు రావాలి.. సమాజానికి స్ఫూర్తిగా నిలవాలి







సామాజిక శాస్త్రవేత్త, కవి, రచయిత, డా. మేడపాటి ఇమ్మానుయేల్

ఆవేశం, అహంకారం, అక్రమార్జనతో అనర్థాలే
సామాజిక శాస్త్రవేత్త డాక్టర్ మేడపాటి ఇమ్మానుయేల్

అమరావతి, నవంబర్ 11(జై భీమ్ న్యూస్)

ప్రతి మనిషి తన ప్రవర్తనను మార్చుకొని, నైతిక విలువలతో జీవిస్తూ సమాజానికి స్ఫూర్తిగా నిలవాలని సామాజిక శాస్త్రవేత్త డాక్టర్ మేడపాటి ఇమ్మానుయేల్ సూచించారు. మనిషి జీవితంలో ఆవేశం, అహంకారం, అక్రమార్జన, అనవసర ప్రచార ఆర్భాటాలు అనర్థాలకు దారితీస్తాయని ఆయన పేర్కొన్నారు. అదుపు తప్పి మాట్లాడటం, ఆవేశంతో నిర్ణయాలు తీసుకోవడం వల్ల వ్యక్తిగత జీవితంతో పాటు సామాజిక సంబంధాలు కూడా దెబ్బతింటాయని తెలిపారు. ప్రస్తుతం అనుభవిస్తున్న సుఖసంతోషాలు, పదవులు, ఆస్తులు శాశ్వతమైనవిగా భావించి విర్రవీగడం సరికాదన్నారు. కాలానుగుణంగా పరిస్థితులు, సమీకరణాలు మారుతుంటాయని, ఉద్యోగం, వ్యాపారం, సంపద ఏదైనా వాటిని ఎలా సంపాదించామనే విషయాన్ని ప్రతి ఒక్కరూ ఆత్మపరిశీలన చేసుకోవాలని సూచించారు. ఊయల ఊగుతున్నప్పుడు జోలపాట వినిపించినట్లే, పరిస్థితులు తారుమారైనప్పుడు కష్టాలు ఎదురవుతాయనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. మనిషి తనకు లభించిన అవకాశాలకు, దైవానికి కృతజ్ఞతతో ఉండాలని, అహంకారంతో ఇతరులను తక్కువ చేసి చూడకూడదని పేర్కొన్నారు. అక్రమ మార్గాల్లో సంపాదించిన సొమ్ముతో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ గొప్పతనాన్ని ప్రదర్శించుకోవడం వల్ల నిజమైన గౌరవం లభించదన్నారు. సేవ అనేది స్వచ్ఛమైన మనసుతో, నిస్వార్థంగా చేయాల్సిన కార్యమని అభిప్రాయపడ్డారు. మాటతీరు మనిషి వ్యక్తిత్వానికి అద్దం పడుతుందని, ఇతరులను సంబోధించే విధానంలోనే గౌరవం ప్రతిబింబిస్తుందని తెలిపారు. 'ఏమిటిరా' అని అగౌరవంగా మాట్లాడటానికి, 'ఏవండీ' అని మర్యాదగా పలకరించడానికి ఎంతో వ్యత్యాసం ఉందన్నారు. ప్రతి చిన్న విషయానికీ ఫొటోలు, ప్రచారం కోసం ఆరాటపడటం కంటే సమాజానికి ఉపయోగపడే మంచి పనులు చేయడంపై దృష్టి సారించాలని సూచించారు. మద్యపానం వంటి వ్యసనాలకు బానిసలై, గంటసేపు కూడా వాటికి దూరంగా ఉండలేని వ్యక్తులు ఇతరుల ప్రవర్తనను విమర్శించేందుకు ముందుకు రావడం సమంజసం కాదన్నారు. ముందుగా తమలోని లోపాలను గుర్తించి సరిదిద్దుకున్న తర్వాత ఇతరులకు సలహాలు ఇవ్వాలని పేర్కొన్నారు. వాస్తవాలను పక్కనపెట్టి తమను తాము గొప్పవారిగా చిత్రీకరించుకోవడం, తెలిసిన విషయాలకు రంగులు అద్ది ప్రజలను తప్పుదోవ పట్టించడం వల్ల ప్రయోజనం ఉండదన్నారు. అదిగో పామంటే ఇదిగో తోక అన్నట్లుగా అసత్య ప్రచారాలు చేస్తూ కాలయాపన చేయడం ప్రజలను మోసగించడమేనని పేర్కొన్నారు. నిజాయితీ, వినయం, క్రమశిక్షణ, పరస్పర గౌరవం, నైతిక విలువలతో జీవించినప్పుడే మనిషికి సమాజంలో నిజమైన గుర్తింపు లభిస్తుందని తెలిపారు. ఇతరులను విమర్శించే ముందు తమ ప్రవర్తనను సమీక్షించుకోవాలని, ప్రతి ఒక్కరూ తమ జీవితాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుకొని సమాజానికి స్ఫూర్తిగా నిలవాలని సామాజిక శాస్త్రవేత్త డాక్టర్ మేడపాటి ఇమ్మానుయేల్ పిలుపునిచ్చారు.

మౌలానా అబుల్ కలాం ఆజాద్ సేవలు చిరస్మరణీయం

ఆధునిక విద్యకు, శాస్త్రీయ దృక్పథానికి పునాదులు వేసిన మహనీయుడు ఆజాద్

కాకినాడ, నవంబర్ 11(జై భీమ్ న్యూస్)





ఆధునిక విద్యాభివృద్ధికి, శాస్త్రీయ దృక్పథానికి పునాదులు వేసిన మహనీయుడు మౌలానా అబుల్ కలాం ఆజాద్ అని రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి, కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు పేర్కొన్నారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకుని బుధవారం కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు మాట్లాడుతూ, భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రిగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ దేశ విద్యారంగ అభివృద్ధికి విశేష కృషి చేశారని తెలిపారు. యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ), ఐఐటీలు, సంగీత నాటక అకాడమీ, సాహిత్య అకాడమీ వంటి ప్రతిష్టాత్మక సంస్థల ఏర్పాటుకు ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు. దేశంలో ఉన్నత విద్యాభివృద్ధికి, శాస్త్రీయ ఆలోచనా విధానం పెంపొందించడానికి ఆయన వేసిన పునాదులు నేటికీ మార్గదర్శకంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. దేశానికి ఆయన అందించిన విశిష్ట సేవలకు గుర్తింపుగా 1992లో మరణానంతరం భారతరత్న పురస్కారం ప్రదానం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ నాయకులు రహీమ్, తాజుద్దీన్, సయిద్, మూర్తుజా, పైసల్, సయిద్ అలీ, అన్వర్, బేగ్, ఇమామ్ షాహెబ్, ఖాదర్ అలీ ఖాన్, మొహద్దీన్, అలీషా, కరీముల్లా తదితరులు పాల్గొన్నారు.

హసన్‌పర్తి మీడియా పాయింట్ మాదే.. మరో కమిటీ పేరుతో తప్పుడు ప్రచారం చేస్తే సహించేది లేదు!

ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన కమిటీయే అధికారికం
అధ్యక్షుడు ఎలుకరాజు సదానందం



హసన్‌పర్తి, నవంబర్ 11(జై భీమ్ న్యూస్)

హసన్‌పర్తి మీడియా పాయింట్ పేరుతో కొంతమంది వ్యక్తిగత స్వార్థ ప్రయోజనాల కోసం మరో కమిటీని ఏర్పాటు చేసినట్లు ప్రచారం చేస్తూ ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారని హసన్‌పర్తి మీడియా పాయింట్ అధ్యక్షుడు ఎలుకరాజు సదానందం ఆరోపించారు. బుధవారం హసన్‌పర్తి మండల కేంద్రంలోని మీడియా పాయింట్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ మూడు నెలల క్రితం మండలానికి చెందిన 25 మంది విలేకరులు ప్రత్యక్ష ఓటింగ్‌లో పాల్గొని ప్రజాస్వామ్యబద్ధంగా మీడియా పాయింట్ కమిటీని ఎన్నుకున్నారని తెలిపారు. ఈ ఎన్నికల్లో అధ్యక్ష పదవికి పోటీ చేసిన ఎలుకరాజు సదానందం, ప్రత్యర్థి దండుగూడం రాజకుమార్‌పై ఒక్క ఓటు మెజారిటీతో విజయం సాధించగా, ప్రధాన కార్యదర్శిగా పోటీ చేసిన గరిగె శ్రీనివాస్, గడ్డం సంపత్‌పై 19 ఓట్ల ఆధిక్యంతో గెలుపొందారని వివరించారు. కోశాధికారిగా దాడి చిరంజీవి, సహాయ కార్యదర్శిగా గోలె రవీందర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని తెలిపారు. ఉపాధ్యక్షులుగా దాడి భిక్షపతి, పోగుల రాజుకుమార్ ఓటింగ్ ద్వారా ఎన్నికయ్యారని, మరో ఐదుగురు కార్యవర్గ సభ్యులను కూడా ఎన్నుకున్నట్లు వెల్లడించారు. ఈ ఎన్నికల ఫలితాలను గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ ఈసీ సభ్యుడు, ఎన్నికల అధికారి కందుకూరి సంజీవ్ ప్రకటించారని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన కమిటీ కొనసాగుతుండగా, కొంతమంది మరో సమూహంగా ఏర్పడి హసన్‌పర్తి మీడియా పాయింట్ పేరుతో పత్రికల్లో ప్రకటనలు ఇవ్వడాన్ని అధ్యక్షుడు ఎలుకరాజు సదానందం, ప్రధాన కార్యదర్శి గరిగె శ్రీనివాస్ తీవ్రంగా ఖండించారు. వ్యక్తిగత ప్రయోజనాల కోసం కొందరిని ప్రలోభాలకు గురిచేస్తూ తప్పుడు ప్రచారాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ప్రజలు ఇలాంటి ప్రకటనలను నమ్మవద్దని, కమిటీల పేరుతో మోసాలకు పాల్పడే వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని వారు సూచించారు. జర్నలిస్టులపై ప్రజల్లో అపనమ్మకం కలిగించేలా ఎవరైనా ప్రయత్నిస్తే భవిష్యత్తులో తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

కాకినాడ నుంచి పలు ప్రాంతాలకు కొత్త రైళ్ల ఏర్పాటు చేయాలి

రైల్వే అధికారులకు ప్రతిపాదనలు పంపాలని ఎమ్మెల్యే వనమాడి కొండబాబు ఆదేశం



కాకినాడ, నవంబర్ 11(జై భీమ్ న్యూస్)

కాకినాడ నగర రైల్వే ప్రయాణికుల సౌకర్యాలను మెరుగుపరిచేందుకు, మరిన్ని ప్రాంతాలకు రైలు సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు రైల్వే అధికారులను ఆదేశించారు. బుధవారం కాకినాడ టౌన్ రైల్వే స్టేషన్‌లో జరుగుతున్న ఆధునీకరణ పనులను రైల్వే అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కాకినాడ నుంచి వివిధ ప్రాంతాలకు కొత్త రైళ్ల ఏర్పాటు, ప్రస్తుతం ఉన్న రైళ్ల పొడిగింపుపై అధికారులతో చర్చించారు. ప్రస్తుతం కాకినాడ--విశాఖపట్నం మధ్య నడుస్తున్న రైలును శ్రీకాకుళం రోడ్డు వరకు పొడిగించాలని ప్రతిపాదించారు. అలాగే కాకినాడ--హైదరాబాద్, కాకినాడ--చెన్నై మధ్య వందే భారత్ రైళ్లను ప్రవేశపెట్టాలని కోరారు. అదేవిధంగా కాకినాడ నుంచి వారణాసికి ప్రత్యేక రైలు ఏర్పాటు చేయాలని, నగరంలో మార్వాడీ సమాజానికి చెందిన ప్రజలు అధిక సంఖ్యలో నివసిస్తున్న నేపథ్యంలో వారి సొంత రాష్ట్రమైన రాజస్థాన్‌కు ప్రయాణ సౌకర్యం కల్పించేలా కాకినాడ--జోధ్‌పూర్ రైలును కూడా ప్రవేశపెట్టాలని సూచించారు. ఈ ప్రతిపాదనలన్నింటినీ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి, తదుపరి చర్యల కోసం ప్రతిపాదనలు పంపించాలని రైల్వే అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రైల్వే స్టేషన్ సూపరింటెండెంట్ శంకర్ రావు, సివిల్ వర్క్స్ అధికారి చందు, ఇతర రైల్వే సిబ్బంది, కాకినాడ పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మల్లిపూడి వీరుతో పాటు పలువురు పాల్గొన్నారు.

టీజీపీఎస్సీ ఛైర్మన్ బుర్రా వెంకటేశంను మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్, నవంబర్ 11(జై భీమ్ న్యూస్)



తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) ఛైర్మన్ బుర్రా వెంకటేశంను హనుమకొండలోని ఆర్ అండ్ బీ గెస్ట్‌హౌస్‌లో బుధవారం వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఛైర్మన్ బుర్రా వెంకటేశంకు పూల మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ భేటీలో ఇరువురు పరస్పరం శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా
Jai Bheem TV
సామాన్యుడి ఆయుధంగా

ఎల్‌నినో ప్రభావంపై ప్రజల్లో ముందస్తు అవగాహన కల్పించాలి

నీటి కొరత నివారణకు ఇంటింటా జల చైతన్య ఉద్యమం

500 మంది ఉపాధ్యాయ శిక్షణార్థులతో ప్రత్యేక ప్రజా చైతన్య కార్యక్రమం -- డాక్టర్ నల్లాని శ్రీనివాస్



వరంగల్, నవంబర్ 11(జై భీమ్ న్యూస్)

భవిష్యత్తులో ఎల్‌నినో ప్రభావంతో ఏర్పడే వాతావరణ మార్పులు, వర్షపాతం హెచ్చుతగ్గులు, అధిక ఉష్ణోగ్రతలు, నీటి కొరత వంటి సమస్యలపై ప్రజల్లో ముందస్తు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని కాకతీయ విశ్వవిద్యాలయం విద్యా కళాశాల ప్రిన్సిపాల్ అండ్ హెడ్ డాక్టర్ నల్లాని శ్రీనివాస్ అన్నారు. నీటి వనరుల సంరక్షణ, నీటి పొదుపుపై ప్రజలను చైతన్యపరిచేందుకు ఇంటింటా జల చైతన్య ఉద్యమాన్ని చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కాకతీయ విశ్వవిద్యాలయం విద్యా కళాశాల ఆధ్వర్యంలో నిర్వహించనున్న 'జల చైతన్య--2026: ఎల్‌నినో ప్రభావం--భవిష్యత్ నీటి కొరతపై ప్రజా చైతన్య కార్యక్రమం' పోస్టర్‌ను బుధవారం డాక్టర్ నల్లాని శ్రీనివాస్ అధ్యాపకులు, ఉపాధ్యాయ శిక్షణార్థుల సమక్షంలో ఆవిష్కరించారు. అనంతరం నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎల్‌నినో అనేది పసిఫిక్ మహాసముద్ర ఉపరితల ఉష్ణోగ్రతల్లో చోటుచేసుకునే మార్పులకు సంబంధించిన వాతావరణ దృగ్విషయమని, దీని ప్రభావం ప్రపంచంలోని వివిధ ప్రాంతాల్లో వర్షపాతం, ఉష్ణోగ్రతలపై భిన్నంగా ఉంటుందని వివరించారు. వాతావరణ మార్పుల నేపథ్యంలో నీటి వనరులను కాపాడుకోవడం, భూగర్భ జలాలను పెంపొందించడం, వర్షపు నీటిని ఒడిసిపట్టడం ప్రతి ఒక్కరి బాధ్యతగా గుర్తించాలని సూచించారు. కాకతీయ విశ్వవిద్యాలయం పరిధిలోని వివిధ బీఈడీ కళాశాలల సహకారంతో సుమారు 500 మంది ఉపాధ్యాయ శిక్షణార్థుల భాగస్వామ్యంతో ఈ ప్రజా చైతన్య కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహించేందుకు ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు. శిక్షణార్థులు బృందాలుగా ఏర్పడి పట్టణాలు, గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి నీటి పొదుపు ఆవశ్యకతను వివరిస్తారని పేర్కొన్నారు. కుళాయిల ద్వారా నీటి వృథాను అరికట్టడం, ఇంటి పైకప్పులపై పడే వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంపొందించడం, ఇంకుడు గుంతల నిర్మాణం, చెరువులు, కుంటలు, స్థానిక నీటి వనరుల సంరక్షణ, నీటి పునర్వినియోగం, మొక్కల పెంపకం, పర్యావరణ పరిరక్షణపై ప్రజలకు అవగాహన కల్పించనున్నట్లు వెల్లడించారు. కరపత్రాలు, పోస్టర్లు, ర్యాలీలు, నినాదాల ద్వారా విద్యార్థులు, యువత, మహిళలు, ప్రజలను ఈ కార్యక్రమంలో భాగస్వాములను చేయనున్నట్లు తెలిపారు. ఉపాధ్యాయ శిక్షణ పొందుతున్న విద్యార్థులు కేవలం తరగతి గదులకే పరిమితం కాకుండా సమాజంలోని సమస్యలపై స్పందించి ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని డాక్టర్ నల్లాని శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఉపాధ్యాయుడు సమాజ మార్పుకు మార్గదర్శకుడని, విద్య ద్వారా సామాజిక సమస్యలపై ప్రజలకు అవగాహన కల్పించవచ్చని పేర్కొన్నారు. ప్రతి ఇంటిలో నీటి పొదుపు అలవాటును పెంపొందించి, భవిష్యత్ తరాలకు నీటి భద్రత కల్పించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. "నీరు మన హక్కు మాత్రమే కాదు.. భవిష్యత్ తరాల పట్ల మన బాధ్యత. ఎల్‌నినో ప్రభావం ప్రకృతి ఇస్తున్న హెచ్చరికగా గుర్తించి, ప్రతి నీటి చుక్కను కాపాడుతూ భవిష్యత్ తరాలకు జీవన భరోసా కల్పించాలి" అని ఆయన పిలుపునిచ్చారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో విద్యా కళాశాల అధ్యాపకులు బండి వేణు, వేణుమాధవ్, మాణిక్యరావు, పరిశోధక విద్యార్థులు, బీఈడీ, ఎంఈడీ ఉపాధ్యాయ శిక్షణార్థులు తదితరులు పాల్గొన్నారు.

కొత్తకొండ శ్రీ వీరభద్రస్వామి దేవస్థానంలో టెండర్ కమ్ బహిరంగ వేలం

2027 జాతర సందర్భంగా వివిధ కాంట్రాక్టులు, అమ్మకపు హక్కుల కేటాయింపు.. ఈ నెల 16న వేలం



భీమదేవరపల్లి, నవంబర్ 11(జై భీమ్ న్యూస్)

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తకొండ శ్రీ వీరభద్రస్వామి దేవస్థానంలో 2027 నూతన సంవత్సర జాతర సందర్భంగా వివిధ కాంట్రాక్టులు, అమ్మకపు హక్కుల కేటాయింపునకు టెండర్ కమ్ బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి కిషన్ తెలిపారు. ఈ నెల 16వ తేదీ సోమవారం ఉదయం 11 గంటల నుంచి దేవస్థాన ప్రాంగణంలో వేలం ప్రక్రియ చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. ఇందులో భాగంగా ఎండుకొబ్బరికాయలు, బియ్యం, బట్టలు, కందిపప్పు, కొబ్బరికాయల సేకరణ, పుట్టబట్టలు, పసుపు, పార్కింగ్ నిర్వహణ, రంగులు, సున్నాలు వేసే పనులకు సంబంధించి హక్కులను కేటాయించనున్నారు. 2027 జనవరి 1 నుంచి డిసెంబర్ 31 వరకు ఏడాది కాలానికి ఎండుకొబ్బరికాయలు, బియ్యం, బట్టలు, కందిపప్పు తదితర హక్కులకు రూ.2 లక్షలు, కొబ్బరికాయల సేకరణ హక్కులకు రూ.2 లక్షలు కనీస ధరగా నిర్ణయించారు. అలాగే జనవరి 1 నుంచి 31 వరకు పుట్టబట్టలు, పసుపు అమ్మకపు హక్కులకు రూ.10 వేలు, జనవరి 10 నుంచి 20 వరకు జరిగే జాతర సందర్భంగా పార్కింగ్ నిర్వహణకు రూ.50 వేలు, 2026 డిసెంబర్ 1 నుంచి 2027 జనవరి 5 వరకు రంగులు, సున్నాలు వేసే పనులకు రూ.10 వేలు కనీస ధరగా నిర్ణయించినట్లు తెలిపారు. ప్రతి టెండర్‌కు దరఖాస్తు రుసుముగా రూ.200 చెల్లించాల్సి ఉంటుందని వెల్లడించారు. టెండర్, బహిరంగ వేలంలో పాల్గొనదలచిన ఆసక్తి గల కాంట్రాక్టర్లు, వ్యాపారులు దేవస్థానం ప్రకటించిన నిబంధనలు, అర్హతలను పాటిస్తూ అవసరమైన పత్రాలతో నిర్ణీత సమయానికి హాజరుకావాలని ఆలయ కార్యనిర్వహణాధికారి కిషన్ సూచించారు. వేలంలో హక్కులు పొందినవారు దేవస్థానం నిబంధనలకు అనుగుణంగా నిర్ణీత కాలపరిమితిలో బాధ్యతలు నిర్వహించాలని, నిబంధనల ఉల్లంఘన జరిగితే కేటాయింపులు రద్దు చేసే అధికారం దేవస్థానానికి ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. జాతర ఏర్పాట్లలో భాగంగా నిర్వహిస్తున్న ఈ టెండర్ కమ్ బహిరంగ వేలంలో ఆసక్తి గలవారు పాల్గొనాలని కోరారు.

వరంగల్ జిల్లాలో ఏడు ప్రైవేట్ ఆసుపత్రులు, స్కానింగ్ కేంద్రాల్లో తనిఖీలు





పీసీపీఎన్‌డీటీ చట్టం ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు

వరంగల్, నవంబర్ 11(జై భీమ్ న్యూస్)

వరంగల్ జిల్లాలో పీసీపీఎన్‌డీటీ చట్టం అమలును పకడ్బందీగా పర్యవేక్షించేందుకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బుధవారం ఏడు ప్రైవేట్ ఆసుపత్రులు, స్కానింగ్ కేంద్రాల్లో జిల్లా తగిన అధికారుల కమిటీ సభ్యులు తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో వరంగల్ ఆర్డీఓ సుమ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రాజిరెడ్డి, ఎంహెచ్ఎన్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ సాజిదా, అభ్యుదయ సేవా సమితి అధ్యక్షుడు మండల పరశురాములు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్కానింగ్ కేంద్రాల్లోని రికార్డులు, రిజిస్టర్లు, యంత్రాల నిర్వహణతో పాటు పీసీపీఎన్‌డీటీ చట్టానికి సంబంధించిన నిబంధనల అమలును కమిటీ సభ్యులు క్షుణ్ణంగా పరిశీలించారు. గర్భస్థ శిశువు లింగ నిర్ధారణ పరీక్షలు ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్వహించరాదని, శిశువు ఆడా, మగా అనే విషయాన్ని తల్లిదండ్రులకు లేదా ఇతరులకు వెల్లడించకూడదని వైద్యులు, స్కానింగ్ కేంద్రాల నిర్వాహకులకు స్పష్టమైన సూచనలు చేశారు. పీసీపీఎన్‌డీటీ చట్టాన్ని ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని, నిబంధనలను ఉల్లంఘించే ఆసుపత్రులు, స్కానింగ్ కేంద్రాల నిర్వాహకులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని కమిటీ సభ్యులు హెచ్చరించారు. జిల్లాలో చట్టం అమలుపై నిరంతర పర్యవేక్షణ కొనసాగుతుందని తెలిపారు.

ఎల్కతుర్తి ప్రభుత్వ పాఠశాలలో అల్పాహార పథకం ప్రారంభం

విద్యార్థులతో కలిసి అల్పాహారం చేసిన ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు





ఎల్కతుర్తి, నవంబర్ 11(జై భీమ్ న్యూస్)

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలనే లక్ష్యంతో చేపట్టిన అల్పాహార కార్యక్రమం హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రారంభమైంది. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు విద్యార్థులతో కలిసి అల్పాహారం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పేద, బడుగు, బలహీన వర్గాల కుటుంబాలకు ఈ పథకం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. రోజువారీ కూలీ పనులకు వెళ్లే తల్లిదండ్రులకు తమ పిల్లలకు ఉదయం అల్పాహారం అందించడం కొన్నిసార్లు కష్టంగా మారుతుందని, అలాంటి కుటుంబాలకు ప్రభుత్వ పాఠశాలల్లోనే పౌష్టికాహారం అందించడం గొప్ప నిర్ణయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంతో విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటూ చదువుపై మరింత ఏకాగ్రత చూపేందుకు అవకాశం కలుగుతుందని అన్నారు. విద్యార్థుల ఆరోగ్యం, విద్యాభివృద్ధి, పేద కుటుంబాల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్‌కు, తెలంగాణ ప్రభుత్వానికి ఎల్కతుర్తి గ్రామ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్ఎస్‌సీఎస్ చైర్మన్ ఎలిగేటి ఇంద్రసేనారెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్, పీసీసీ సభ్యుడు బొమ్మనపల్లి అశోక్ రెడ్డి, సింగిల్ విండో మాజీ చైర్మన్ రాజేశ్వరరావు, డాక్టర్ రమేష్, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు అంబాల శ్రీకాంత్, మాజీ అధ్యక్షుడు శ్రీకాంత్, ఆర్ఐ సదానందం, ఎంపీడీవో, గ్రామ సర్పంచ్, వార్డు సభ్యులు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మూసీ ప్రక్షాళనకు అనుమతులు

మొదటి పేజీ తరువాయి

ఎదుర్కొంటున్నారని, ఫ్లోరైడ్ సమస్యకు తోడు కాలుష్యం కూడా ప్రజల జీవితాలను ప్రభావితం చేస్తోందని పేర్కొన్నారు. మూసీ ప్రాజెక్టు కేవలం సుందరీకరణ కాదని, నదిని పూర్తిస్థాయిలో ప్రక్షాళన చేసి పరివాహక ప్రాంతాలను అభివృద్ధి చేయడమే లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ ప్రక్రియలో ఎవరికీ నష్టం జరగకుండా బాధితులను నూటికి నూరు శాతం ఆదుకుంటామని హామీ ఇచ్చారు. రాజకీయాలకు అతీతంగా అందరూ ప్రాజెక్టులో భాగస్వాములు కావాలని కోరారు. చెరువు పునరుద్ధరణ అనంతరం నిర్వహణ సక్రమంగా ఉండేలా సైబరాబాద్ మున్సిపల్ కమిషనరేట్, ఇందిరా మహిళా శక్తి మహిళలు బాధ్యతలు చేపట్టాలని, మహిళా శక్తి విక్రయ కేంద్రాల ద్వారా స్థానిక ఆర్థిక కార్యకలాపాలను ప్రోత్సహించాలని సూచించారు. చెరువు ప్రాంతాన్ని పండుగలు, సాంస్కృతిక కార్యక్రమాలకు వేదికగా తీర్చిదిద్దాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సినీనటుడు అక్కినేని నాగార్జున, ఎంపీలు అనిల్ కుమార్ యాదవ్, వేం నరేందర్ రెడ్డి, కొండా విశ్వేశ్వర రెడ్డి, కుందూరు రఘువీర్ రెడ్డి, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షురాలు గద్వాల విజయలక్ష్మి, శాసనమండలి విప్ పట్నం మహేందర్ రెడ్డి, హైడ్రా కమిషనర్ రంగనాథ్, పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

శాస్త్రీయ పశుపోషణ, పంటల సాగుతోనే రైతులకు అధిక ఆదాయం

ఖేత్ బచావో అభియాన్ - రబీ 2026లో రైతులకు అవగాహన, శిక్షణ కార్యక్రమం






జనగామ, నవంబర్ 11(జై భీమ్ న్యూస్)

రైతులు భూసార పరిరక్షణతో పాటు శాస్త్రీయ పశుపోషణ, ఆధునిక వ్యవసాయ పద్ధతులను అవలంబించినప్పుడే వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకోవచ్చని మామునూర్ వ్యవసాయ విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు డాక్టర్ టి. విజయ భాస్కర్, డాక్టర్ జె. సాయి కిరణ్ అన్నారు. ఖేత్ బచావో అభియాన్ -- రబీ 2026లో భాగంగా జనగామ జిల్లా స్టేషన్ ఘన్‌పూర్ మండలంలోని జిల్లా పశువైద్య, పశుసంవర్ధక శాఖ అధికారి కార్యాలయంలో బుధవారం రైతులకు అవగాహన, శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. మామునూర్ వ్యవసాయ విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రధానమంత్రి ధన ధాన్య కృషి యోజన పథకం కింద శాస్త్రీయ పశుదాణా యాజమాన్యంపై శిక్షణతో పాటు జనజాతీయ గౌరవ దినోత్సవంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు మాట్లాడుతూ నేల సారాన్ని కాపాడటం, భూక్షయాన్ని నివారించడం, వ్యవసాయ వనరులను పరిరక్షించడంలో పశుసంపద కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. పశువుల ఎరువును సక్రమంగా వినియోగించడం ద్వారా భూసారాన్ని పెంపొందించవచ్చని వివరించారు. అనంతరం శాస్త్రీయ పాడి పశువుల పెంపకంపై రైతులకు శిక్షణ ఇచ్చారు. అధిక పాల దిగుబడినిచ్చే పశువుల ఎంపిక, పశువుల పాకల నిర్మాణం, సమతుల్య దాణా, పునరుత్పత్తి నిర్వహణ, వ్యాధుల నివారణ, పశువుల ఆరోగ్య పరిరక్షణ తదితర అంశాలను వివరించారు. మధ్యాహ్నం నిర్వహించిన శిక్షణలో ఆధునిక పాడి పరిశ్రమ నిర్వహణ, పశువుల అవసరాలకు అనుగుణంగా దాణా తయారీ, వివిధ రకాల పశుగ్రాస పంటల సాగు, వేసవిలో పశువుల సంరక్షణ, ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. అలాగే పెద్ద, చిన్న నెమరువేసే పశువులకు అవసరమైన ప్రాంతీయ ఖనిజ లవణ మిశ్రమం వినియోగం, దాని వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా పశువైద్య, పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ మురళీధర్ మాట్లాడుతూ మామునూర్ వ్యవసాయ విజ్ఞాన కేంద్రం అందిస్తున్న శిక్షణలు, సాంకేతిక సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. శాస్త్రీయ పద్ధతులను తమ వ్యవసాయ క్షేత్రాల్లో అమలు చేసి అధిక దిగుబడులు, ఆదాయం పొందాలని కోరారు. ఈ సందర్భంగా రైతులకు ప్రాంతీయ ఖనిజ లవణ మిశ్రమాన్ని పంపిణీ చేయడంతో పాటు పశుదాణా సమతుల్యీకరణ, పశుగ్రాసం నిల్వ చేసే విధానం (సైలేజ్) తయారీపై అవగాహన కరపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ ఘన్‌పూర్ సహాయ సంచాలకుడు డాక్టర్ దేవేందర్, జనగామ సహాయ సంచాలకులు డాక్టర్ అశోక్, డాక్టర్ రవి ప్రసాద్, లింగాల ఘన్‌పూర్ పశువైద్యాధికారి డాక్టర్ జితేందర్, జనగామ పశువైద్యాధికారి డాక్టర్ శ్రీకాంత్ తదితర అధికారులు పాల్గొన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో మొత్తం 106 మంది రైతులు పాల్గొనగా, వారిలో 70 మంది పురుషులు, 36 మంది మహిళలు ఉన్నారు.

భూముల రీసర్వేను పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించాలి





నవంబర్ నెలాఖరులోగా తొలి విడత రీసర్వే పూర్తి చేయాలి -- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

రీసర్వేలో నాణ్యతకు ప్రాధాన్యత.. అవకతవకలకు పాల్పడితే సస్పెన్షన్‌తో పాటు క్రిమినల్ కేసులు

జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష

వరంగల్, నవంబర్ 11(జై భీమ్ న్యూస్)

రాష్ట్రంలో భూముల రీసర్వే ప్రక్రియను ప్రజలకు మేలు జరిగేలా పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధికారులను ఆదేశించారు. రీసర్వేలో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, పనులను త్వరగా పూర్తి చేయాలనే తొందరపాటులో తప్పులకు తావివ్వకూడదని స్పష్టం చేశారు. నవంబర్ నెలాఖరులోగా ప్రతి జిల్లాలో తొలి విడతగా ఎంపిక చేసిన 70 గ్రామాలతో పాటు నక్షా లేని గ్రామాల్లో రీసర్వే ప్రక్రియను పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్దేశించారు. బుధవారం హైదరాబాద్ నుంచి రెవెన్యూ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో మంత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి భూముల రీసర్వే పురోగతిపై సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇప్పటికే పలుమార్లు సమావేశాలు నిర్వహించడంతో పాటు ఉమ్మడి జిల్లాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించి జిల్లా, మండల స్థాయిలో రెవెన్యూ అంశాలపై సమీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. రీసర్వే ఫలితాలపై క్షేత్రస్థాయి నివేదికలను సేకరిస్తూ, ఎదురవుతున్న సమస్యలు, లోపాలు, వాటి పరిష్కార మార్గాలను పరిశీలిస్తున్నట్లు పేర్కొన్నారు. రీసర్వేకు సంబంధించి రూపొందించిన ప్రామాణిక కార్యాచరణ విధానం (ఎస్ఓపీ)ను అధికారులు పక్కాగా అమలు చేయాలని సూచించారు. క్షేత్రస్థాయి వాస్తవ పరిస్థితులను ప్రతిబింబించేలా నివేదికలు రూపొందించాలని, ఉన్నతాధికారులను సంతృప్తిపరిచే నివేదికలకే పరిమితం కాకూడదని స్పష్టం చేశారు. ప్రతి మండలంలో ప్రత్యేక సర్వే బృందాలను ఏర్పాటు చేసి, అందుబాటులో ఉన్న లైసెన్స్‌డ్ సర్వేయర్ల సేవలను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని ఆదేశించారు. రీసర్వే పనులను వేగవంతం చేసేందుకు సర్వే బృందాల సంఖ్యను పెంచాలని తెలిపారు. రాబోయే ఏడాదిన్నర కాలంలో రాష్ట్రవ్యాప్తంగా మూడు విడతల్లో రీసర్వే ప్రక్రియను పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడించారు. రీసర్వే చేపట్టే గ్రామాల్లో రైతులకు ముందుగానే సమాచారం అందించాలని, నోటీసులు జారీ చేసి వారి సమక్షంలోనే సర్వే నిర్వహించాలని మంత్రి సూచించారు. సర్వే నివేదికలపై అభ్యంతరాలు ఎక్కడ, ఎలా సమర్పించాలి, వాటిని ఏ విధంగా పరిష్కరిస్తారనే విషయాలపై ప్రజలకు ముందస్తు అవగాహన కల్పించాలని తెలిపారు. రీసర్వే పూర్తయిన గ్రామాల్లో సర్వే వివరాలను దండోరా ద్వారా ప్రజలకు తెలియజేసి, అభ్యంతరాలు స్వీకరించేందుకు తగిన అవకాశం కల్పించాలని ఆదేశించారు. వచ్చిన అభ్యంతరాలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు. రీసర్వే పూర్తయిన ప్రాంతాల్లో కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలను క్యూఆర్ కోడ్‌తో అందించనున్నట్లు మంత్రి తెలిపారు. భూముల సర్వే వివరాలు, రెవెన్యూ రికార్డుల్లో ఎలాంటి తప్పులు లేకుండా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని పేర్కొన్నారు. ముఖ్యంగా అసైన్డ్ భూములకు సంబంధించిన పట్టాలు అసలైనవా, నకిలీవా అనే విషయాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని ఆదేశించారు. పట్టాలు పొందిన వ్యక్తులే ప్రస్తుతం భూములను అనుభవిస్తున్నారా, ఇతరులు అనుభవిస్తున్నట్లయితే వారు నిబంధనల ప్రకారం అర్హులా కాదా అనే అంశాలను నిర్ధారించాలని సూచించారు. పట్టాలో పేర్కొన్న భూమి విస్తీర్ణానికి, క్షేత్రస్థాయిలో ఉన్న విస్తీర్ణానికి మధ్య తేడాలుంటే వాటిని గుర్తించి సరిచేయాలన్నారు. సాగునీటి చెరువులు, రహదారులు, కుంటలు, ఇతర అభివృద్ధి పనుల కోసం గతంలో భూసేకరణ చేసిన భూములకు సంబంధించిన సర్వే నంబర్లలో ఉన్న సమస్యలను గుర్తించి పరిష్కరించాలని అధికారులకు సూచించారు. రీసర్వే ప్రక్రియలో ఎలాంటి సమస్యలు పెండింగ్‌లో ఉండకుండా సమగ్రంగా పరిశీలించాలని తెలిపారు. రీసర్వేలో ఏ అధికారి అయినా అక్రమాలకు, అవకతవకలకు పాల్పడినట్లు తేలితే సస్పెన్షన్‌తో పాటు క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని మంత్రి హెచ్చరించారు. భవిష్యత్తులో ప్రజలకు ఎలాంటి భూ వివాదాలు తలెత్తకుండా కచ్చితమైన రికార్డుల రూపకల్పనకు ప్రాధాన్యతనిస్తూ రీసర్వేను పారదర్శకంగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో వరంగల్ జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎల్. కిషోర్ కుమార్, జిల్లా రెవెన్యూ అధికారి విజయలక్ష్మి, వరంగల్ ఆర్డీవో సుమ, నర్సంపేట ఆర్డీవో ఉమారాణి తదితర అధికారులు పాల్గొన్నారు.

నర్సంపేట డి-అడిక్షన్ కేంద్రాన్ని సందర్శించిన వరంగల్ సీపీ ఎన్. శ్వేత

వ్యసన బాధితులకు మెరుగైన వైద్య సేవలు, మౌలిక సదుపాయాలు కల్పించాలి

నర్సంపేట, నవంబర్ 11(జై భీమ్ న్యూస్)

మాదకద్రవ్యాల వ్యసనానికి గురైన వారికి మెరుగైన వైద్య సేవలు అందించడంతో పాటు, వారు పూర్తిగా వ్యసనం నుంచి బయటపడేలా అవసరమైన చికిత్స, కౌన్సెలింగ్, పునరావాస సదుపాయాలు కల్పించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, ఐపీఎస్ సూచించారు. బుధవారం నర్సంపేటలోని ప్రభుత్వ వైద్య కళాశాలలో నిర్వహిస్తున్న డి-అడిక్షన్ కేంద్రాన్ని ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా కేంద్రంలో మాదకద్రవ్యాల వ్యసనానికి గురైన వారికి అందిస్తున్న వైద్య చికిత్స, కౌన్సెలింగ్, పునరావాస సేవల గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. వ్యసన బాధితులకు నాణ్యమైన వైద్యం అందించడంతో పాటు, వారు మాదకద్రవ్యాల బారినుంచి పూర్తిగా బయటపడేలా నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని వైద్య సిబ్బందికి సూచించారు. మాదకద్రవ్యాల నిర్మూలనలో పోలీస్, వైద్య శాఖలు సమన్వయంతో పనిచేయడం ఎంతో కీలకమని పేర్కొన్నారు. వ్యసనానికి గురైన వారిని నేరస్థులుగా కాకుండా బాధితులుగా పరిగణించాలని, వారికి అవసరమైన వైద్య సహాయం, మానసిక ధైర్యం కల్పించి తిరిగి సమాజంలో గౌరవప్రదమైన జీవితాన్ని గడిపేలా ప్రోత్సహించాలని సీపీ సూచించారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణా, వినియోగానికి సంబంధించిన సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు తెలియజేయాలని, డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ పోలీస్ శాఖకు సహకరించాలని పిలుపునిచ్చారు. అనంతరం డి-అడిక్షన్ కేంద్రంలో మౌలిక సదుపాయాలను మరింత మెరుగుపరిచి, చికిత్స పొందుతున్న వారికి మెరుగైన వసతులు కల్పించేలా చర్యలు తీసుకోవాలని నర్సంపేట ఇన్‌స్పెక్టర్‌కు సూచించారు. ఇందుకోసం సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట ఏసీపీ రవీందర్, ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, డ్రగ్ కంట్రోల్ టీం ఇన్‌స్పెక్టర్ సాయిరమణ, ఆర్ఎస్ఐ పూర్ణచందర్, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ దామోదరిబాయి, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సంధ్య, డి-అడిక్షన్ కేంద్రం ఇన్‌చార్జి డాక్టర్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



ఉస్మానియా ఇంజనీరింగ్ కళాశాల కాంట్రాక్ట్ అధ్యాపకుడు భూక్య రమేష్ నాయక్‌కు కేయూ కాంట్రాక్ట్ అధ్యాపకుల ఘన నివాళి

కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలి - కేయూ కాంట్రాక్ట్ జేఏసీ డిమాండ్

వరంగల్, నవంబర్ 11(జై భీమ్ న్యూస్)

హైదరాబాద్‌లోని ఉస్మానియా ఇంజనీరింగ్ కళాశాలలో కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న భూక్య రమేష్ నాయక్ గుండెపోటుతో మృతి చెందడం పట్ల కాకతీయ విశ్వవిద్యాలయ కాంట్రాక్ట్ అధ్యాపకులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బుధవారం కాకతీయ విశ్వవిద్యాలయంలో కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ల జేఏసీ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కేయూ కాంట్రాక్ట్ జేఏసీ చైర్మన్ డాక్టర్ పి. కరుణాకర్ రావు, కన్వీనర్ డాక్టర్ సాధు రాజేష్ మాట్లాడుతూ.. గత సంవత్సరం 11 రోజుల పాటు కాంట్రాక్ట్ అధ్యాపకులు సమ్మె చేసిన అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు యూజీసీ పే స్కేల్స్, ఉద్యోగ భద్రత అమలు కాకపోవడం ఆందోళనకరమని పేర్కొన్నారు. ఇటీవల ప్రభుత్వం విడుదల చేసిన జీవో నంబర్ 31, ఖాళీల భర్తీకి సంబంధించి చేసిన ప్రకటనల నేపథ్యంలో కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు తీవ్ర అభద్రతాభావానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంట్రాక్ట్ అధ్యాపకుల భవిష్యత్తుపై నెలకొన్న ఆందోళనల మధ్య భూక్య రమేష్ నాయక్ గుండెపోటుతో మృతి చెందడం అత్యంత బాధాకరమని అన్నారు. గత రెండు నెలల క్రితమే కాకతీయ విశ్వవిద్యాలయానికి చెందిన కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఉ. రవీందర్ కూడా గుండెపోటుతో మృతి చెందారని గుర్తు చేశారు. రాష్ట్రంలోని 12 విశ్వవిద్యాలయాల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లకు నూతన నియామకాలు చేపట్టే ముందే ఉద్యోగ భద్రత కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. యూజీసీ పే స్కేల్స్ అమలుతో పాటు కాంట్రాక్ట్ అధ్యాపకుల సేవలకు తగిన గుర్తింపు, భరోసా కల్పించాలని కోరారు. ఈ నివాళుల కార్యక్రమంలో డాక్టర్ రంగారెడ్డి, డాక్టర్ బైరి నిరంజన్, డాక్టర్ బి. సతీష్, డాక్టర్ చంద్రశేఖర్, డాక్టర్ నాగేశ్వర్, డాక్టర్ సూర్యనారాయణ, తూర్పాటి వెంకటేష్, రాజేశ్వరి, డాక్టర్ స్వప్న, భాగ్యలక్ష్మి, సంతోష్, డాక్టర్ వందన తదితర కాంట్రాక్ట్ అధ్యాపకులు పాల్గొన్నారు.



నల్లబెల్లి గ్రామానికి కోటి రూపాయలతో విద్యుత్ సబ్‌స్టేషన్ మంజూరు

ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకు సర్పంచ్ జక్కి అనిత శ్రీకాంత్ కృతజ్ఞతలు

నల్లబెల్లి, నవంబర్ 11(జై భీమ్ న్యూస్)



నల్లబెల్లి గ్రామ ప్రజల విద్యుత్ సమస్యల పరిష్కారం, మెరుగైన విద్యుత్ సరఫరా లక్ష్యంగా సుమారు కోటి రూపాయల నిధులతో విద్యుత్ సబ్‌స్టేషన్ మంజూరు చేసిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్కకు నల్లబెల్లి గ్రామ సర్పంచ్ జక్కి అనిత శ్రీకాంత్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను సన్మానించి ధన్యవాదాలు తెలియజేశారు. అదేవిధంగా నల్లబెల్లి గ్రామ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని అధిక మొత్తంలో నిధులు కేటాయిస్తూ గ్రామ ప్రగతికి సహకరిస్తున్న ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కతో పాటు వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుకు గ్రామ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. నూతన విద్యుత్ సబ్‌స్టేషన్ ఏర్పాటు వల్ల నల్లబెల్లి గ్రామంతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలకు నాణ్యమైన విద్యుత్ సరఫరా అందుబాటులోకి వస్తుందని, ముఖ్యంగా వ్యవసాయ, గృహ విద్యుత్ అవసరాలకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నల్లబెల్లి గ్రామంలో నిర్మించనున్న విద్యుత్ సబ్‌స్టేషన్ ప్రారంభోత్సవానికి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క స్వయంగా విచ్చేసి ప్రారంభించాలని సర్పంచ్ జక్కి అనిత శ్రీకాంత్ సాదరంగా ఆహ్వానించారు. భవిష్యత్తులోనూ గ్రామ అభివృద్ధికి మరింత సహకారం అందించాలని కోరారు.

పింగిళి కళాశాలలో ఘనంగా జాతీయ విద్యా దినోత్సవ వేడుకలు

విద్యతోనే సమాజ అభివృద్ధి సాధ్యం - ప్రిన్సిపాల్ ప్రొ. బి. చంద్రమౌళి



హన్మకొండ, నవంబర్ 11(జై భీమ్ న్యూస్)

హనుమకొండ జిల్లా వడ్డేపల్లిలోని పింగిళి ప్రభుత్వ మహిళా డిగ్రీ, పీజీ కళాశాల (స్వయంప్రతిపత్తి)లో ఇంగ్లీష్ విభాగం ఆధ్వర్యంలో జాతీయ విద్యా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ. బి. చంద్రమౌళి అధ్యక్షత వహించి మాట్లాడుతూ, భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ విద్యారంగానికి అందించిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరికీ విద్య ఎంతో అవసరమని, విద్య ద్వారానే సమాజ అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. కళాశాల ఇంగ్లీష్ విభాగాధిపతి, బోర్డ్ ఆఫ్ స్టడీస్ (బీఓఎస్) చైర్‌పర్సన్ పి.డి. సుజాత ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జాతీయ విద్యా దినోత్సవ ప్రాధాన్యతను వివరించడంతో పాటు మౌలానా అబుల్ కలాం ఆజాద్ విద్యారంగానికి చేసిన కృషిని కొనియాడారు. ఈ సందర్భంగా కళాశాలలోని బీబీఏ, బీఏ, బీజెడ్సీ విద్యార్థినులకు వివిధ పోటీలు నిర్వహించారు. పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థినులకు ప్రిన్సిపాల్ ప్రొ. బి. చంద్రమౌళి చేతుల మీదుగా పుస్తకాలు, ప్రశంసాపత్రాలు అందజేసి అభినందించారు. అనంతరం విద్యార్థినులు మంచి పౌరులుగా, మంచి మనుషులుగా ఎదిగి సమాజానికి సేవ చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ ప్రతిజ్ఞ కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డా. బి. సువర్ణ, టి. రమేష్ కుమార్, పి. రాంరెడ్డితో పాటు పలువురు అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

గొన్య నాయక్ తండాలో నూతన బస్టాండ్ల ప్రారంభం

తండా ప్రజల రాకపోకల ఇబ్బందులను గుర్తించి రెండు బస్టాండ్ల నిర్మాణం ప్రారంభించిన సర్పంచ్ కే. శంకర్



వికారాబాద్, నవంబర్ 11(జై భీమ్ న్యూస్)

వికారాబాద్ జిల్లా దోమ మండలం మోత్కూరు తండాల పరిధిలోని గొన్య నాయక్ తండా గ్రామపంచాయతీ పరిధిలో రెండు నూతన బస్టాండ్లను సర్పంచ్ కే. శంకర్ ప్రారంభించారు. గ్రామపంచాయతీ పరిధిలోని బద్య నాయక్ తండా, నీల నాయక్ తండా, కేషిలమ్మ తండా, హట్య నాయక్ తండా, పాశం బాండ తండా, నల్లోంపు తండా ప్రజలు రాకపోకల సమయంలో ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించిన సర్పంచ్ శంకర్ చొరవ తీసుకొని బస్టాండ్ల నిర్మాణం చేపట్టారు. నిర్మాణ పనులు పూర్తికావడంతో నేడు వాటిని ప్రారంభించారు. ప్రజల అవసరాలను గుర్తించి అభివృద్ధి కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తూ సర్పంచ్ శంకర్ ముందుకు సాగడం పట్ల తండావాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో కేతవత్ చందర్ నాయక్, పాత్లవత్ గోపాల్ నాయక్, పాత్లవత్ పాండు నాయక్, బాలు నాయక్, పాత్లవత్ మంగేష్ నాయక్, పాత్లవత్ మూర్త్యా నాయక్, కేతవత్ హాబ్రియా నాయక్, ఉప సర్పంచ్ పాత్లవత్ హరి, మోత్కూరు మాజీ సర్పంచ్ కోటమ్మ, గ్రామ కార్యదర్శి ప్రభాకర్ గౌడ్, సాంకేతిక సహాయకుడు బాలయ్య, వార్డు సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE సమస్యలపై సమరంగా Jai Bheem TV సామాన్యుడి ఆయుధంగా

రోషన్ మేక హీరోగా మూవీ ఘనంగా ప్రారంభం



టాలీవుడ్‌లో ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థగా గుర్తింపు తెచ్చుకున్న అశోక క్రియేషన్స్ మరో భారీ ప్రాజెక్ట్‌ను ప్రకటించింది. పాన్ ఇండియా స్థాయిలో తెరకెక్కనున్న ఈ చిత్రం సంస్థకు ప్రొడక్షన్ నెం.3. అశోక్ వర్ధన్ ముప్పా, సునీల్ బలుసు నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. క్రియేటివ్ డైరెక్టర్ మోహనకృష్ణ ఇంద్రగంటి, యంగ్ సెన్సేషన్ రోషన్ మేక ఈ ప్రాజెక్ట్ కోసం చేతులు కలిపారు. విభిన్నమైన కథలు, సరికొత్త కథనాలతో సినిమాలు తెరకెక్కించే మోహనకృష్ణ ఇంద్రగంటి.. ఈ చిత్రంలో రోషన్‌ను సరికొత్త కోణంలో చూపించనున్నారు. తన స్క్రీన్ ప్రెజెన్స్,ఆకట్టుకునే నటనతో ఇప్పటికే తన ప్రతిభను నిరూపించుకున్న రోషన్.. ఈ భారీ చిత్రంతో మరో కొత్త అవతార్‌లో ప్రేక్షకులను అలరించనున్నారు. ముప్పా వెంకయ్య చౌదరి సమర్పణలో రూపొందుతున్న ఈ చిత్రం నేడు ఘనంగా ప్రారంభమైంది. ఈ ప్రతిష్టాత్మక పాన్ ఇండియా సినిమా ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. ముప్పా వెంకయ్య చౌదరి కెమెరా స్విచ్ ఆన్ చేయగా, హీరో శ్రీకాంత్ క్లాప్ కొట్టారు. అనంతరం ముప్పా వెంకయ్య చౌదరి చిత్ర బృందానికి స్క్రిప్ట్ అందజేశారు. దర్శకుడు మోహనకృష్ణ ఇంద్రగంటి రోషన్ మేకను గతంలో ఎన్నడూ చూడని పవర్ ఫుల్ సూపర్‌హీరో అవతార్‌లో చూపించేందుకు భారీ స్థాయి యాక్షన్ అడ్వెంచర్ కథను సిద్ధం చేశారు. ఈ తన డ్రీమ్ ప్రాజెక్ట్ కోసం ఆయన దాదాపు ఏడాదిన్నర పాటు ప్రీ-ప్రొడక్షన్ వర్క్ చేశారు. స్క్రిప్ట్‌ను పూర్తిస్థాయిలో డెవలప్ చేయడంతో పాటు, ప్రతి అంశాన్ని జాగ్రత్తగా తీర్చిదిద్దారు. ఆసక్తికరమైన కథాంశానికి అత్యాధునిక సాంకేతికత, భారీ స్థాయి విజువల్స్‌ను జోడించి అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకునేలా ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. ఈ సినిమాతో బాలీవుడ్ నటి రేఖా పాండే తెలుగు చిత్ర పరిశ్రమలోకి అడుగుపెడుతున్నారు. నటుడు వినయ్ రాయ్ కీలక పాత్రలో కనిపించనున్నారు. వీరిద్దరి రాకతో ఈ ప్రాజెక్ట్‌పై మరింత ఆసక్తి నెలకొంది. ఈ చిత్రానికి టాప్ టెక్నికల్ టీం పనిచేస్తోంది. పి.జి. విందా సినిమాటోగ్రఫీ నిర్వహించనున్నారు. 'హనుమాన్', 'మిరాయ్' చిత్రాలతో గుర్తింపు తెచ్చుకున్న గౌర హరి సంగీతం అందిస్తున్నారు. ప్రముఖ ప్రొడక్షన్ డిజైనర్లు రామకృష్ణ సబ్బాని, మోనికా నిగోత్రే ఈ సినిమా కోసం భారీ విజువల్ వరల్డ్‌ను రూపొందించనున్నారు. అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన యాక్షన్ కొరియోగ్రాఫర్ లీ విటేకర్‌తో పాటు రామకృష్ణ యాక్షన్ సన్నివేశాలను రూపొందించనున్నారు. మార్తాండ్ కె. వెంకటేష్ ఎడిటింగ్. యంగ్ హీరో సూపర్‌హీరో జానర్‌లోకి అడుగుపెడుతుండటం, విభిన్నమైన కథలతో గుర్తింపు తెచ్చుకున్న దర్శకుడు మోహనకృష్ణ ఇంద్రగంటి ఈ ప్రాజెక్ట్‌కు దర్శకత్వం వహిస్తుండటం, ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ అశోక క్రియేషన్స్ భారీ స్థాయిలో నిర్మిస్తుండటంతో ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొంటున్నాయి. రోషన్ మేకను సరికొత్త, అద్భుతమైన అవతార్‌లో ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చేందుకు మేకర్స్ సిద్ధమవుతున్నారు.ప్రపంచ స్థాయి ప్రమాణాలతో భారీగా తెరకెక్కనున్న ఈ సినిమా షూటింగ్ డిసెంబర్ మొదటి వారంలో ప్రారంభం కానుంది. నటీనటులు: రోషన్ మేక, రేఖా పాండే, వినయ్ రాయ్.

మహిళా పరిశోధకురాలిపై మానసిక వేధింపులు

పరిశోధకురాలుపై బెదిరింపులతో భయపెట్టించినట్లు ఆరోపణలు.

సదరు పార్ట్ టైం అధ్యాపకుడు డాక్టర్ సోల్తి కిరణ్ కుమార్ పై పలు ఆరోపణలు కలవు.

అధికారుల అండ రాజకీయ పలుకుబడితో బెదిరింపులకు పాల్పడుతున్న ట్లు పరిశోధకురాలు ఆరోపిస్తుంది.

పార్ట్ టైం అధ్యాపకుడి ఆగడాలను వెనకేసుకొస్తున్న అధికారులు.

కాకతీయ యూనివర్సిటీలో పీహెచ్‌డీ పరిశోధకురాలిపై అవమానకర వ్యాఖ్యలు?


పార్ట్‌టైమ్ ఉద్యోగిపై అసభ్యకరంగా ప్రవర్తించారంటూ ఆరోపణలు..

రిజిస్ట్రార్‌కు ఫిర్యాదు చేసిన పరిశోధకురాలు



వరంగల్, నవంబర్ 11(జై భీమ్ న్యూస్)

కాకతీయ విశ్వవిద్యాలయంలోని యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్‌లో పీహెచ్‌డీ పరిశోధకురాలిపై అవమానకర వ్యాఖ్యలు, అనుచిత ప్రవర్తన చోటుచేసుకున్నాయంటూ విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్‌కు ఫిర్యాదు అందింది. ఈ ఘటనపై నిష్పక్షపాతంగా సమగ్ర విచారణ జరిపి, ఆరోపణలు నిర్ధారణ అయితే బాధ్యులపై కఠిన క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని బాధితురాలు కోరారు. ఫిర్యాదులో పేర్కొన్న వివరాల ప్రకారం.. 2026 నవంబర్ 7వ తేదీన ఉదయం సుమారు 11:40 గంటల సమయంలో యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్‌లో పార్ట్‌టైమ్‌గా పనిచేస్తున్న సోల్తి కిరణ్ కుమార్ గౌడ్ తనతో గౌరవం లేని విధంగా గట్టిగా మాట్లాడుతూ అవమానకర వ్యాఖ్యలు చేశారని ఆమె ఆరోపించారు. తన విద్యార్హతలు, వ్యక్తిగత పరిజ్ఞానం, వ్యక్తిత్వాన్ని ప్రశ్నించడంతో పాటు ఎన్ఐఎస్ శిక్షణ పొందిన విషయాన్ని సైతం ఎగతాళి చేస్తూ మాట్లాడారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ ఘటనతో తీవ్ర మానసిక ఒత్తిడికి గురై పానిక్ అటాక్‌కు లోనయ్యానని, అదే రోజు అత్యవసర వైద్య చికిత్స కోసం ఆసుపత్రిలో చేరాల్సి వచ్చిందని తెలిపారు. విశ్వవిద్యాలయం అనేది విద్యార్థులు, పరిశోధకులు గౌరవప్రదమైన, భద్రమైన వాతావరణంలో విద్యను అభ్యసించే ప్రదేశమని, అలాంటి చోట పరిశోధకుల ఆత్మగౌరవం, వ్యక్తిగత గౌరవానికి భంగం కలగకుండా అధికారులు చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ఉందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఘటనపై నిష్పక్షపాతంగా, సమగ్రంగా విచారణ జరిపి ఆరోపణలు నిర్ధారణ అయితే సంబంధిత వ్యక్తిపై తగిన క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని, విచారణ సమయంలో తన పరిశోధన, విద్యా కార్యకలాపాలకు ఎలాంటి ఆటంకం కలగకుండా చూడటంతో పాటు ప్రతీకార చర్యలకు అవకాశం లేకుండా రక్షణ కల్పించాలని రిజిస్ట్రార్‌ను కోరారు. అలాగే తన ఫిర్యాదును అధికారికంగా స్వీకరించి విచారణ పురోగతి, తుది నిర్ణయాన్ని తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ వ్యవహారంపై కాకతీయ విశ్వవిద్యాలయ ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి సమగ్ర విచారణ చేపట్టి, పరిశోధకులకు గౌరవప్రదమైన, భద్రమైన విద్యా వాతావరణాన్ని కల్పించాలని బాధితురాలు కోరారు. అయితే, ఫిర్యాదులో చేసిన ఆరోపణలపై విచారణ అనంతరం వాస్తవాలు వెల్లడికావాల్సి ఉంది.



Date: 09 November 2026

To,
The Registrar,
Kakatiya University, Warangal

Subject: Complaint of verbal abuse and disrespectful conduct by Mr. Kiran Kumar and request for disciplinary inquiry

Respected Sir,

I, Pallavi Jarupula, am a Ph.D. scholar at the University College of Physical Education (UCPE), Kakatiya University. I am submitting this complaint about the humiliating and disrespectful treatment I faced from Mr. Kiran Kumar, and I request a formal inquiry.

Incident

On 7 November 2026, at about 11:40 AM, at Kakatiya University, I stood before Mr. Kiran Kumar and apologised respectfully. He remained seated and, in a raised voice, said to me in Telugu:

- "Nuvvu ni saduvu entha?" (What is your education worth?)
- "Niku em vachu?" (What do you know?)
- "Ma em antukunnav?" (What do you think of yourself?)
- "Nuvv running chegalava nalaga?" (Can you run like me?)
- "Nuvv NIS chesi vachina ani buildup istunnava?" (Are you showing off because you completed NIS?)
- "Ni character naku telusu." (I know about your character.)

Despite my repeated apologies, he continued in this manner.

Impact

The remarks belittled my education and my NIS qualification and cast an unfounded slur on my character. I suffered severe distress and a panic attack, and required emergency hospital admission on the same day, 7 November 2026.

Grounds for complaint

A scholar who apologises respectfully should not be shouted at, demeaned, and have her character questioned. This conduct violates the dignity of a student and the standards expected of university faculty toward scholars.

Requests

1. Initiate a prompt, impartial inquiry and take appropriate disciplinary action if the allegations are established.
2. Ensure I face no retaliation, academic or otherwise, and that my research work is not affected during the inquiry.
3. Acknowledge this complaint and inform me of the progress and outcome of the inquiry.

I am willing to appear before the competent authority and give a detailed statement.

Yours sincerely,

(Signature)
Pallavi Jarupula

ఘనంగా (గోట్) సినిమా ప్రీ రిలీజ్

ప్రముఖ హాస్య కథానాయకుడు సుడిగాలి సుధీర్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం ఉ.మా.ం.ు (గోట్) దివ్యభారతి హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రానికి వేదవ్యాస్ దర్శకుడు. మహాతేజ క్రియేషన్స్ అండ్ జైష్ణవ్ ప్రొడక్షన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి చంద్రశేఖర్ రెడ్డి మొగుళ్ళ నిర్మాత. ప్రముఖ నిర్మాణ సంస్థ ఏషియన్ సినిమాస్ సమర్పణలో ఈ చిత్రం నవంబరు 12న థియేట్రికల్ విడుదల కానుంది.ఈ సందర్భంగా ఈ చిత్ర ప్రీరిలీజ్ వేడుక హైదరాబాద్‌లో ఘనంగా జరిగింది. ఈ వేడుకకు హీరో మంచు మనోజ్, నిర్మాత నిరంజన్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సందర్భంగా నిర్మాత నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ " సుడిగాలి సుధీర్‌కు నేను అభిమానిని.. ఆయన బుల్లితెర నుంచి ఎలా ఎదిగాడో అందరికి తెలుసు. సుడిగాలి సుధీర్ మరిన్ని మంచి సినిమాలు చేయాలని కోరుకుంటున్నాను. గోట్ పెద్ద హిట్ కావాలని ఆశిస్తున్నాను' అన్నారు. హీరోయిన్ దివ్యభారతి మాట్లాడుతూ " ఈ సినిమా కోసం రెండేళ్లుగా ఎదురుచూస్తున్నాను. ఈ రోజు సినిమా విడుదల కావడం ఎంతో ఆనందంగా ఉంది. ఈ సినిమా నా కెరీర్‌లో ఎంతో ముఖ్యమైన సినిమా. ఇది కేవలం ఎంటర్‌టైన్‌మెంట్ సినిమానే కాదు. నేడు గ్రామాల్లో జరుగుతున్న బెట్టింగ్.. గ్యాంబ్లింగ్‌ల గురించి చెప్పే సినిమా. ఈ సినిమాలో సొసైటీకి మంచి మేసేజ్ ఉంది. ఈ సినిమాను ఈ రోజు ఇలా విడుద ల అవుతుంది అంటే నిర్మాత చంద్రశేఖరే కారణం. ఎన్నో కష్టాలు ఎదుర్కొని నిర్మాత ఎక్కడా రాజీ పడకుండా ఈసినిమాను పూర్తిచేశాడు. ఈ సినిమాతో నాకు పర్సనల్‌గా ఎంతో ఎమోషనల్ అనుబంధం ఉంది. ఈ సినిమా తప్పకుండా బ్లాక్‌బస్టర్ అవ్వాలని కోరుకుంటున్నాను. దర్శకుడు వేదవ్యాస్ మాట్లాడుతూ " ఆన్‌లైన్ బెట్టింగ్ వల్ల భారతదేశంలో ఎన్నో లక్షల మంది ఎఫెక్ట్ అవుతున్నారు. దాదాపు 20 కోట్ల మంది నష్టపోయారు. మా ఊరిలో ఎవరూ బెట్టింగ్ ఆడకూడదు అనే ఊరిలో జరిగే కథ ఇది. ఆ గ్రామం కోసం జరిగే ఫైట్ ఏమిటి అనేది ఈ కథ. తప్పకుండా ఈ సినిమా అందరికి నచ్చుతుందని.. బ్లాక్‌బస్టర్ అవుతుందని అనుకుంటున్నారు. చెప్పాలనుకున్న ఈ గొప్ప విషయాన్ని హిలేరియస్ ఎంటర్‌టైన్‌మెంట్ అండ్ ఎమోషన్‌తో చెప్పాను' అన్నారు. నిర్మాత చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ " ఈ మూవీకి ఎంత్ విల్‌పవర్‌తో ఓ కామన్‌మ్యాన్‌లా పూర్తిచేశాను. ఈ సినిమా ఎన్ని కష్టాలను ఎదుర్కొన్న ఓ మంచి క్వాలిటి సినిమా చేశానన్న గర్వంగా చెప్పగలను చిరంజీవి గారికి ఖైదిలా సుడిగాలి సుధీర్‌కు గోట్ ఉంటుంది. దివ్యభారతి పాత్ర చాలా బాగుంటుంది. ఈ సినిమా కోసం ఎంతో సహకరించింది. ఆమెకు హీరోయిన్‌గా ఇది మంచి డెబ్యూ. ఈ సినిమాకు మణిశర్మ సంగీతం మరో లెవల్‌కు తీసుకెళ్లింది. కమర్షియల్ ఫార్మాట్‌లో చెప్పిన సందేశాత్మక చిత్రమిది. తప్పకుండా ప్రేక్షకులు మా కష్టానికి తగిన ప్రతిఫలం విజయం రూపంలో ఇస్తారని నమ్ముతున్నాను' అన్నారు. మంచు మనోజ్ మాట్లాడుతూ " ఈ రోజు గోట్ వేడుకలో పాల్గొనడం సంతోషంగా ఉంది. ఇండస్ట్రీలో హీరోగా నిలదొక్కుకోవాలంటే అంతా ఆషామాషి కాదు. ఈ సినిమా సుధీర్‌తో పాటు అందరికి మంచి విజయం అందించాలి కోరుకుంటున్నాను' అన్నారు. హీరో సుడిగాలి సుధీర్ మాట్లాడుతూ " చాలా ఒడిదుడుకులు. అడ్డంకులు దాటుకుని సినిమా ప్రేక్షకుల ముందుకు రాబోతుంది.



ఈసినిమా కోసం అందరం చాలా కష్టపడి పనిచేశాం. ఈ ఫంక్షన్‌కు మనోజ్ గారు రావడం ఎంతో ఆనందంగా ఉంది.చంద్రశేఖర్ రెడ్డి గారు ఈసినిమాను ఎక్కడా రాజీపడకుండా నిర్మించారు. ఈ సినిమా చూడండి. నచ్చితే పది మందికి చెప్పండి. తప్పకుండా అందరూ ఈ సినిమాను థియేటర్‌లో ఎంజాయ్ చేయాలి' అని కోరుకుంటున్నాను అన్నారు.

HEAD OFFICE FLAT NO 101 2ND FLOOR SADGURU APTS BEHIND BAZAR THARANKA SEC BAD 500017,
HYDERABAD TELANGANA STATE OFFICE
PHONE NAMBER 9603437744, 7729045143,9441015254,7893948284 EMAIL : JAIBHEEMTVINDIA@GMAIL. COM, WEBSITE: WWW.JAIBHEEM,TV.COM